సూర్య 18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 29 మే 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 216

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞కరెంట్ అఫైర్స్
☞నమూనా ప్రశ్నాపత్రాలు
☞విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ తదియ రా.2.59, ఆరుద్ర రా.2.23 వర్జ్యం ఉ.11.25 నుంచి 12.57 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.51 నుంచి 10.41 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.43 వరకు

## కార్యకర్తల నమ్మకాన్ని

# నిలబెట్టుకుంటా



● నాబలం, బంధుగణం అంతా కార్యకర్తలే ● తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు ● మరోమారు జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక ● బాబుతో ప్రమాణ స్వీకారం చేయించిన వర్ల రామయ్య ● తెదేపా జాతీయ అధ్యక్షుడుగా 12వ సారి ఎన్నుకున్న చంద్రబాబు ను మహానాడు ● దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తానని హామీ ● రాయలసీమలో ఫ్యాక్షనిజం తుదముట్టించి అభివృద్ధికి బాటలు వేస్తున్నాం ● కోనసీమకంటే అనంతపురంలోనే సంపదనా పరులు ఎక్కువయ్యారు ● 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం ● ముఖ్యమంత్రి చంద్రబాబు

వివరాలు లోపలి పేజీల్లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## చదువుతోనే గుర్తింపు

ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని రాష్ట ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని మండపడ్డారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన పాలన అందిస్తున్నామన్నారు.



3 లో

● ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారు ● జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోంది ● నిరుద్యోగులను పట్టించుకోకుండా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదు ● కేసీఆర్ ఫ్యామిలీలోని వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి ● గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి

## తెలంగాణ హైకోర్టు కొత్త సీజేగా అపరేష్ కుమార్



3 లో

## ఎన్టీఆర్ చరిత్ర అజరామరం

**మహానాడు తెలుగువారి గుండెల్లో నిలిచిపోయింది : పవన్ కళ్యాణ్**



2 లో

దివంగత నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాలలో టీడీపీ నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్నారు.

## 14 పంటలకు

# మద్దతు ధర పెంపు..

● ఎంఎస్పీ కోసం రూ.2.7లక్షల కోట్లు కేటాయింపు ● రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లు ● అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా నిర్ణయం ● బద్వేల్-నెల్లూరు 4లేన్ రోడ్డు అభివృద్ధికి ఆమోదం ● కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు ● క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



6 లో

## అంతే ఇంతే!





రాబోయే కాలానికి కాబోయే మన నాయకుడన్నమాట..

## మోడీకి శశిథరూర్ చంచాగిరి



6 లో

● థరూర్‌పై కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ధ్వజం ● బీజేపీకి సూపర్ స్పోక్స్‌పర్సన్‌గా మారారని విమర్శ ● సైనిక ఆపరేషన్లను మోడీ సొంత ప్రచారానికి వాడుకుంటున్నారని ఆరోపణ

కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ఇప్పుడు సొంత పార్టీ నేతల నుంచే తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. భారత ప్రభుత్వానికి చెందిన ఒక అఖిలపక్ష బృందానికి సారథి హోదాలో ఆయన ప్రస్తుతం విదేశాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా తాజాగా పనామా సిటీలో థరూర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ఖండించారు.

## కేసీఆర్‌తో మరోసారి హరీశ్ రావు భేటీ

● పీసీ ఘోష్ కమిషన్ నోటీసులపై చర్చించిన నేతలు ● విచారణకు వెళ్లాలా? న్యాయ పోరాటం చేయాలా? అనే దానిపై సమాలోచనలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి సమావేశ మయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ఆరోపణలపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ జారీ చేసిన నోటీసుల గురించి చర్చించినట్లు సమాచారం.



వివరాలు లోపలి పేజీల్లో

## నాటి అరాచకపాలనను కళ్లకుకట్టిన

# యువగళం అక్షరరూపం!



2 లో

● యువగళంపై పుస్తకాన్ని సిఎంకు అందజేసిన యువనేత లోకేష్ ● పుస్తకరూపంలో తేవడం అభినందనీయమని ముఖ్యమంత్రి ప్రశంస

కుప్పం శ్రీవరదరాజస్వామి పాదాలచెంత నుంచి ప్రారంభించి 226రోజులపాటు యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పింది.

## ప్రచారం ఇక్కడ నుంచే

# మొదలు పెడతా



3 లో

● స్వామి ఆశీస్సులతోనే నేను ఈస్థాయిలో ఉన్నా ● శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ అభివృద్ధి పనులకు భట్టి భూమి పూజ

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ పున:ప్రతిష్ట మహోత్సవం అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ నిర్వహించారు.



# ఎన్టీఆర్ చరిత్ర అజరామరం : పవన్ కళ్యాణ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దివంగత స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాలలో టీడీపీ నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్నారు ఈ సందర్భంగా జనసేన అధినేత ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ చరిత్ర అజరామరం అని అన్నారు. త్రికరణ శుద్ధితో చేసే ఏ కార్యమైనా సత్ఫలాన్ని ఇస్తుందని తాను విశ్వసిస్తానని.. అటువంటి త్రికరణ శుద్ధితో కార్యాచరణ చేసిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అన్నారు. మనసు, మాట, కర్మ (పని) మూడు అంశాలు సమన్వయం చేసుకొంటూ పని చేయడం ఆయనలో తాను గమనించానని, అందుకే వేషం వేసినా, రాజకీయం ఆచరించినా, ప్రజాసేవ చేసినా ఎన్టీఆర్ సత్ఫలితాలను సాధించారని కొనియాడారు. నటుడిగా, రాజకీయ నేతగా, పరిపాలనాదక్షునిగా.. చరిత్ర పుటలు నుంచి చెరిపివేయలేని చరిత్ర ఆయనదని.. ఈరోజు ఆ మహామనిషి, కళా ఋషి జయంతి సందర్భంగా ఆయనకు పుష్పాంజలి అర్పిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.
మహానాడు అన్న పదం విన్నా, చదివినా..
కాగా మహానాడు అన్న పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది తెలుగుదేశం పార్టీయేనని.. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడిపోయింది అని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మహానాడు సందర్భంగా ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. కడపలో అంగరంగ వైభవంగా మహానాడు చారిత్రక రాజకీయ పండుగ ప్రారంభమైన శుభవేళ నా పక్షాన, జనసేన పక్షాన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులుగా సేవలు అందిస్తున్న పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులుకు శుభాభినందనలు. ఈ మూడు రోజుల వేడుకలో చర్చించనున్న ఆరు అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయి. కార్యకర్తే అధినేత, యువగళం, స్త్రీ శక్తి, సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాతకు అండ వంటి అంశాలపై చర్చించి తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయం. ఈ వేడుక విజయవంతంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# కార్యకర్తల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

● నాబలం, బంధుగణం అంతా కార్యకర్తలే ● తెదేపా జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు ● మరోమారు జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక ● బాబుతో ప్రమాణ స్వీకారం చేయించిన వర్ల రామయ్య ● తెదేపా జాతీయ అధ్యక్షుడుగా 12వ సారి ఎన్నుకున్న చంద్రబాబు ను మహానాడు ● దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తానని హామీ ● రాయలసీమలో ఫ్యాక్షనిజం తుదముట్టించి అభివృద్ధికి బాటలు వేస్తున్నాం ● కోనసీమకంటే అనంతపురంలోనే సంపదనా పరులు ఎక్కువయ్యారు ● 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం





కడప: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మహానాడు వేదికగా పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల ప్రకటించారు. అనంతరం చంద్రబాబు అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీనేతలు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. 1995లో మొదటి సారిగా చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టారు. గత 30 ఏళ్లుగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టీడీపీలో ప్రతి రెండేళ్ల కోసారి అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది. మహానాడు రెండవ రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతలంతా మద్దతు తెలిపారు. దీంతో చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు.
చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టాక.. కడపతో కలుపుకుని ఇప్పటి వరకు 25 మహానాడులు నిర్వహించారు. కరోనా నేపథ్యంలో రెండేళ్లు జూమ్ ద్వారా మహానాడు నిర్వహించారు. ఇకపోతే ప్రతీ రెండేళ్లకోసారి పార్టీ అధినేత ఎన్నిక ప్రక్రియ ఉంటుంది. చంద్రబాబును 12వ సారి టీడీపీ అధినేతగా మహానాడు ఎన్నుకుంది. జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణం చేయించారు.
మరోసారి జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం మహానాడులో పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు.
నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.
తెలుగు జాతి ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది. నా బలం, బలగం తెదేపా. నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. మహానాడులో ఆరు శాసనాలపై అర్థవంతంగా చర్చలు జరిగాయి. రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక రచించుకున్నాం. నక్సలిజం రూపుమాపడానికి నిరంతరం పోరాడిన పార్టీ తెదేపా. రాయలసీమలో ఫ్యాక్షనిజం తుదముట్టించి అభివృద్ధికి బాటలు పరిచాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు..రత్నాల సీమగా మారుస్తానని చెప్పాం. కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి తెదేపా కారణం. హైదరాబాద్లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశాం. తెదేపా అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుంది. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు ఖర్చు చేశాం. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతో పాటు మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం అని చంద్రబాబు అన్నారు.
చంద్రబాబు ప్రసంగంలో ముఖ్యాంశాలు..
175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి.. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తాం
రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్గా మారుస్తాం
జాతీయ రహదారులకు రూ.1.2లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం
రాష్ట్రంలో 24వేల కిలోమీటర్ల మేర గ్రామాల్లో రోడ్లు వేశాం
రాబోయే రోజుల్లో ఉండేది ఒకే ఇజం.. అదే టూరిజం. పర్యాటకం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు
గండికోటలో ఏడాదిలో కృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేస్తాం
తల్లికి వందనం ఇచ్చి ఆడబిడ్డల రుణం తీర్చుకుంటా
ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
వంట గ్యాస్ డబ్బులు నాలుగు నెలలకోసారి ఖాతాల్లో జమ
రూ.9వేల కోట్లతో కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం. 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తాం
కడప స్టీల్ ప్లాంట్ ద్వారా 3వేల మందికి ఉపాధి అవకాశాలు

## నాటి అరాచకపాలనను కళ్లకట్టిన

# యువగళం అక్షరరూపం!

● యువగళంపై పుస్తకాన్ని సిఎంకు అందజేసిన యువనేత లోకేష్
● పుస్తకరూపంలో తేవడం అభినందనీయమని ముఖ్యమంత్రి ప్రశంస



కడప: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై గళమెత్తుతూ తాను చేపట్టిన యువగళం పాదయాత్ర విశేషాలతో రూపొందించిన పుస్తకాన్ని యువనేత నారా లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందజేశారు. 2023 జనవరి 27వతేదీన కుప్పం శ్రీవరదరాజస్వామి పాదాలచెంత నుంచి ప్రారంభించి 226రోజులపాటు యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పింది. యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు/మున్సిపాలిటీలు, 2,097 గ్రామాలను స్పృశిస్తూ 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర జైత్రయాత్రలా సాగింది. పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలు, యాత్రను అడ్డగించేందుకు నాటి వైసిపి ప్రభుత్వం అడగడుగునా సృష్టించిన అడ్డంకులు, ఆనాటి అరాచకపాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, కన్నీటిగాథలను ఈ పుస్తకంలో సచిత్రంగా కళ్లకు కట్టినట్లుగా చూపారు. పుస్తకాన్ని ఆసక్తిగా తిలకించిన ముఖ్యమంత్రి యువనేత లోకేష్ ను అభినందిస్తూ... యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రప్రజల్లో చైతన్యం నింపారని, ఆనాటి అనుభవాలను పుస్తకరూపంలో తేవడం బాగుందంటూ ప్రశంసించారు.

## పదో తరగతి మూల్యాంకనంలో ఒకటి, రెండు చోట్ల తప్పిదాలపై

# ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి

● బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
● బాధిత విద్యార్థులు నష్టపోకుండా చూడాలని సూచన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ ఏడాది జరిగిన పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో పలువురు విద్యార్థులు నష్ట పోయేలా ఒకటి, రెండు చోట్ల జరిగిన తప్పిదాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. రీవాల్యూయేషన్, రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న తర్వాత విద్యార్థుల మార్కుల్లో వ్యత్యాసం కనిపించడాన్నితీవ్ర తప్పిదంగా ముఖ్యమంత్రి పరిగణించారు. నష్టపోయిన విద్యార్థులకు ఇంటర్ ప్రవేశాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. తప్పిదానికి బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుని, వెంటనే నివేదికను సమర్పించాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యవస్థాత్మక సంస్కరణలు తీసుకురావాలని ఆదేశించారు.

## మహారుచులు ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ వంటకాలతో

# ఆహార విందు ఏర్పాట్లు

● మూడో రోజు 5 లక్షల మందికి ఆహారం
● ఫుడ్ కోర్టులు ఏర్పాటు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెదేపా మహానాడు సమావేశంలో రెండు లక్షల మందికిపైగా సభ్యుల కోసం ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ వంటకాలతో ఆహార విందు ఏర్పాట్లు చేశారు. రెండు రోజుల పాటు ప్రతి రోజు రెండు లక్షల మందికిపైగా అల్పాహారం, భోజనం, సాయంత్రం స్నాక్స్ వడ్డించేందుకు ఏర్పాట్లు చేశారు. చివరి రోజు గురువారం జరిగే బహిరంగ సభకు ఐదు లక్షల మందికి ఆహారం అందించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా సభ ప్రాంగణంలో, పరిసర ప్రాంతాల్లోనూ ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నారు.
**రుచుల పండుగగా.. :** వంటకాల విషయంలో ఈసారి ప్రత్యేకంగా 20 రకాల కూరలు, వంటకాలు ప్రతిరోజూ వడ్డించనున్నారు. ఈ పనుల్లో 1700 మంది వంటవారు, 800 మంది వడ్డింపునకు బృందాలు పనిచేస్తున్నాయి. మాంసాహారం,శాఖాహార వంటకాల్లో ప్రాంతీయ రుచులకు ప్రాధాన్యం ఇచ్చారు. ఉదయం అల్పాహారంగా టూటీ ఫ్రూటీ కేసరి, పొంగలి, ఇడ్లీ, టమాటా బాత్ వంటి వంటకాలు అందిస్తారు. మధ్యాహ్నం మాంసాహార ప్రియుల కోసం గోంగూర చికెన్, ఆంధ్ర స్టైల్ చికెన్ కర్రీ, ఎగ్ రోస్ట్ లాంటివి వుంటాయి. శాఖాహారం కోరేవారికి టమాటా పప్పు, గోంగూర పూల్ మఖానా, బెండకాయ బూందీ వంటివి వడ్డిస్తారు. సాయంత్రం స్నాక్స్‌లో కార్న్ సమోసా, మిర్చి బజ్జీలు, పకోడీలు వంటివి అందిస్తారు. రాత్రి విందులో వంకాయ బఠాణీ, ఆలూ ఫ్రై, పెసరపప్పు చారు వంటివి ఉంటాయి. పెద్ద మొత్తంలో తాపేశ్వరం కాజా, ఒంగోలు మైసూర్ పాక్, ఫ్రూట్ హల్వా లాంటి మిఠాయిలను కూడా సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుక కోసం 50 వేల గుడ్లు కూడా సిద్ధం చేశారు. వంటలు తయారవుతున్న మహానాడు వంటశాలను మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు మరియు నేతలు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా ఆవకాయ పచ్చడి తయారీలో పాల్గొనడం విశేషం. తెదేపా మహానాడు ఈసారి కేవలం రాజకీయ చర్చలకే కాకుండా, ఆహారంలోనూ సరికొత్త రుచి చూపించబోతోంది. పార్టీలో పాల్గొనేవారికి ఇది ఓ రుచుల పండుగగా మారనుంది.

## ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు...

# తెలుగువారి ఆత్మ గౌరవం

● ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ ● బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ ● సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లు అని నినదించారు ● ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగువారికి పండుగ రోజు ● ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని రాష్ట్రంగా తీర్చి దిద్దుతాం ● మహానాడు 2వ రోజు ప్రసంగంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ● ఎన్టీఆర్ 102 జయంతి సందర్భంగా ఘన నివాళులు ● ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదని..తెలుగువారి ఆత్మ గౌరవం, పేదవారి గుండెల్లో తీపి జ్ఞాపకమని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లు అని నినదించి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగువారికి పండుగ రోజని, ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజం ఒక్క టీడీపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు ఘనంగా నివాళులర్పించారు. మహానాడు వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.
**తెలుగు తేజం, పౌరుషం, ఆత్మగౌరవం ఎన్టీఆర్ :** మహానాడుకు సముద్రంలా పోటెత్తి వచ్చిన తెలుగు తమ్ముళ్లకు, చెల్లెమ్మలకు, టీడీపీ వీరాభిమానులకు అందరికీ నమస్కారం. మహానాడు తొలి రోజు పలు కీలక అంశాలపై మనం చర్చించుకున్నాం. నిన్నటి మహానాడు చర్చలు ఎంతో అర్థవంతంగా, పార్టీని మరింత బలోపేతం చేసేలా...రాష్ట్ర ప్రజలకు మేలు చేసేలా సాగాయి. ఈ రోజు మన పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు తేజం, తెలుగు ప్రజల ఆత్మగౌరవ శిఖరం, తెలుగు పౌరుషం, సినీ-రాజకీయ సార్వభౌముడు... నందమూరి తారక రామారావు జయంతి. మహనీయులు, కారణ జన్ములు ఎన్టీఆర్ గారికి మహానాడు వేదికగా ఘన నివాళులు అర్పిద్దాం. సాధారణంగా ఒక వ్యక్తిని గాని, ఒక సినిమా హీరోను గాని, ఒక రాజకీయ నాయకుడిని గాని కొంత మంది వ్యక్తులు, కొన్ని సమూహాలు, కొన్ని వర్గాలు అభిమానిస్తాయి. కానీ తెలుగు జాతి మొత్తం అభిమానించే, ఆరాధించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగు జాతికే పండుగ రోజు. ప్రతి ఒక్కరూ స్మరించుకునే రోజు. మనకు తెలిసిన, మన కళ్ల ముందు కనిపించిన యుగపురుషుడు ఎన్టీఆర్. ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం మనం చరిత్రలో చూడలేదు.
**సినీ-రాజకీయాల్లో సింహం :**
ఎన్టీఆర్ జీవితంలో ఎన్నో మలుపులు మరెన్నో మెరుపులు, ఇంకెవరి జీవితంలో లేని మజిలీలున్నాయి. ఒక సాధారణ ప్రభుత్వ ఉద్యోగిగా ప్రస్థానం మొదలుపెట్టి.. తెలుగు సినీ చరిత్రలో ఎవరెస్ట్‌గా ఎదగడం.. ప్రజల కోసం పార్టీ పెట్టి ముఖ్యమంత్రి కావడం.. అనితరసాధ్యం. ఎన్టీఆర్ జీవితం పూల పాన్పు కాదు...నిరంతర పోరాటంతోనే ఎదిగారు. స్వీయ క్రమశిక్షణ, నీతి నిజాయితీ, పట్టుదల ఆయన ఆభరణాలు. పాలు అమ్ముతూ చదువుకున్నా, ప్రభుత్వ ఉద్యోగం చేసినా, సినిమాల్లో నటించినా, రాజకీయాల్లోకి వచ్చినా ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని వీడలేదు. ఒక సామాన్య రైతుబిడ్డగా పుట్టి.. 33 ఏళ్లు వెండితెర జీవితంలోనూ, 14 ఏళ్లు రాజకీయ జీవితంలోనూ అద్వితీయ చరిత్ర సృష్టించారు. అందుకే, ఎన్టీఆర్ పేరు తలుచుకుంటే చాలు... నరాల్లో ఉత్తేజం వస్తుంది. కొండనైనా ఢీ కొట్టగలం అనేంతగా ఆత్మవిశ్వాసం వస్తుంది. పట్టుదల వస్తుంది. ఎన్టీఆర్ విగ్రహం ఒకసారి చూసి మీరు ఏ సంకల్పం చేసినా అది సాధించే శక్తి మీకు వస్తుంది.చైతన్య రథంపై తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతూ నాటి అవినీతి రాజకీయాలపై, ప్రభుత్వ వైఫల్యాలపై ఆయన గర్జించారు. ఆయన ప్రసంగాలు చూస్తుంటే ఆకాశం ఉరిమినట్టు ఉండేది. పార్టీ పెట్టి తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అయిన రికార్డ్ సృష్టించిన వ్యక్తి ఒక్క ఎన్టీఆర్ మాత్రమే.
**ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా :** ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా. రైతుకు నేస్తం.. తాడిత పీడితులకు ధైర్యం... యువతకు భవిష్యత్తు... మహిళలకు అండ... కార్మికులకు అభయం.... అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు మన ఎన్టీఆర్ . తనను వెండితెర ఇలవేల్పు చేసిన తెలుగుప్రజల రుణం తీర్చుకునేందుకు ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. అందుకే ఎంత కష్టమైనా వెనకడుగు వేయలేదు. 60 ఏళ్ల వయసులో రాజకీయాల్లోకి వచ్చి చరిత్ర సృష్టించారు. అవినీతి రాజకీయాలను కడిగి పారేయాలని పట్టుదలే ఆయన్ను రాజకీయాల్లో తీసుకొచ్చింది. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనేది పార్టీ సిద్ధాంతంగా మార్చారు. అధికారం అంటే బాధ్యత అని చాటి చెప్పారు. పదవి అంటే సేవ చేసే అవకాశమని నిరూపించారు. పాలకులు అంటే సేవకులు అని చెప్పి దేశ రాజకీయాల అర్థాన్నే మార్చిన నాయకుడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ పార్టీ పెట్టి....కూడు గూడు గుడ్డ తన విధానం అన్నారు. పార్టీ గుర్తులో ఇల్లు, నాగలి, చక్రం తో తన ప్రాధాన్యాలు వివరించారు. 43 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ రూపొందించిన జెండా శాశ్వతంగా ఉంటుంది. తెలుగుజాతి ఉన్నంతవరకూ ఎన్టీఆర్ గుర్తుంటాడు. ఈ జెండా ప్రజలకు సేవ చేస్తుంది.
**రాజకీయాల్లోకి రాకముందే ప్రజా సేవ :** రాజకీయాల్లోకి రాకముందు కూడా ఎన్టీఆర్ ప్రజల కష్టాల గురించే ఆలోచించేవారు. అందుకే ప్రజలు కష్టాల్లో ఉంటే నేనున్నానంటూ ముందుకొచ్చి సాయం చేసేవారు. 1952 సంవత్సరంలో రాయలసీమలో కరువు వచ్చినప్పుడు,1962లో భారత్‘చైనా మధ్య యుద్ధం జరిగినప్పుడూ విరాళాలు సేకరించారు. 1965లో భారత్ పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు, 1972లో రాష్ట్రంలో కరువు వచ్చినప్పుడు, 1977లో దివిసీమ ఉప్పెన సంభవించినప్పుడు వేలాది మంది చనిపోయారు. ఆ సమయంలో నేనున్నానని అండగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ . మార్చి 29, 1982లో టీడీపీ ఏర్పడిన రోజు . ఈ మార్చికి 43 ఏళ్లయింది. 4 దశాబ్దాల్లో ఎన్నో మైలురాళ్లు దాటాం. ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తున్నాం. ఆయన స్ఫూర్తితోనే సంక్షేమానికి, సంస్కరణలకు పెద్దపీట వేస్తున్నాం. 2024లో ప్రజలిచ్చిన తీర్పుతో విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు ముందుకెళ్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం మన నాయకుడు తపించారు. ఆయన ఆశయం కోసం శాశ్వతంగా పేదరిక నిర్మూలన చేసి ఆర్థిక అసమానతలు తగ్గించి ప్రతి ఒక్కరి జీవితంలో జీవన ప్రమాణాలు పెంచాలనేది టీడీపీ సంకల్పం. నా తెలుగు కుటుంబం , ఆరు శాసనాలు... ఈ రెండు గేమ్ ఛేంజర్ గా తయారవుతాయి. ఎన్టీఆర్ ఆశీస్సులు మనపై ఎప్పుడూ ఉంటాయి. 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రభాగంలో తెలుగు జాతి నిలుస్తుంది. ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పిస్తూ, ఉన్నతంగా ఎదగాలి, విజయం సాధించాలని ఈ కడప మహానాడులో సంకల్పం తీసుకుందామని సీఎం చంద్రబాబు అన్నారు.



# చరిత్ర తిరగరాయబోతున్నాయ్ ఆరు శాసనాలు

● 2047 నాటికి తెలుగుజాతిని ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయాలన్నదే సంకల్పం ● రాబోయే 40 ఏళ్లకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నాం ● మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగు జాతి కోసం ఇదే గడ్డపై పుడతా ● కార్యకర్తే పార్టీకి అధినేత..సుప్రీం..వారి సంక్షేమం నా బాధ్యత ● నేరస్థులతో రాజకీయం చేస్తున్నాం..అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిందే ● మహిళల జోలికొస్తే ఖబడ్దార్ ...అదే వారికి చివరి రోజవుతుంది ● మహానాడు 2వ రోజు ఆరు శాసనాలపై ప్రసంగంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు

కడప, మే 28: ఆరు శాసనాలు తెలుగువారి చరిత్ర తిరగరాయబోతున్నాయని , నా తెలుగు కుటుంబం కోసమే శాసనాలు చేసుకున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. 2047 నాటికి తెలుగుజాతిని ప్రపంచంలోనే నెంబర్ వన్ చేయాలన్నదే సంకల్పం అని,రాబోయే 40 ఏళ్లకు రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నామని తెలిపారు. మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగు జాతి కోసం ఇదే గడ్డపై పుట్టి రుణం తీర్చుకుంటానన్నారు. కార్యకర్తే పార్టీకి అధినేత, సుప్రీం అని, వారి సంక్షేమం బాధ్యత తనదని అన్నారు.. నేరస్థులతో మనం రాజకీయం చేస్తున్నామని, కనుక అనుక్షణం అప్రమత్తంగా ఉండాల్సిందేనన్నారు. ఎవరైనా మహిళల జోలికొస్తే అదే వారికి చివరిరోజు అవుతుందని స్పష్టం చేశారు. మహానాడు 2వ రోజు ఆరు శాసనాలపై సీఎం ప్రసంగించారు.
**నా తెలుగు కుటుంబం :** నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో పార్టీ పెట్టారు. ఆ మూల సిద్ధాంతం నుంచి స్ఫూర్తితో మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో, పాలనా విధానాల్లో నూతనత్వం కోసం 6 శాసనాలను మహానాడు సభలో చర్చించుకుంటున్నాం. పాత తరం విలువలు...కొత్త తరం ఆలోచనలు,అవసరాలకు కలిపి నా తెలుగు కుటుంబం పేరుతో 6 శాసనాలను ప్రతిపాదించాం. తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ 1 చేయడానికి రోడ్ మ్యాపే ఈ ఆరు శాసనాలు నాలెడ్జ్, టెక్నాలజీ, డాటాతో ఎంటర్ ప్రెన్యువర్ షిప్ కలిగిన యువత ప్రపంచ విజయాలను సాధిస్తుందనేది నా నమ్మకం. దీనికి అవసరమైన గ్రౌండ్ ప్రిపేర్ చేస్తాం. నా తెలుగు కుటుంబం నెంబర్ 1 చేస్తా ఇది నా సంకల్పం..ఇదే నా లక్ష్యం. ఇందులో భాగంగా 6 శాసనాలపై మనం ఈ రోజు కొన్ని విషయాలు మాట్లాడుకుందాం.
**కార్యకర్తే అధినేత :** రాజకీయ, పాలనా అంశాల్లో స్టేట్ ఫస్ట్. పార్టీ విషయంలో కార్యకర్తే ఫస్ట్. కార్యకర్తే అధినేత. నాకు మీరే హైకమాండ్. మీరే సుప్రీం. ఇదు నా సిద్ధాంతం. ఒక ప్రాంతీయ పార్టీగా పుట్టిన టీడీపీ లో సభ్యత్వాల సంఖ్య నేడు కోటికి చేరింది. ఇదీ మన బలం. తొలి సారి అసెంబ్లీకి వచ్చిన వాళ్లు మన పార్టీ నుంచి 61( 65 మందికి టిక్కెట్లు) మంది ఉన్నారు. యువతకు అవకాశం ఇచ్చాం. నూతన నాయకత్వాన్ని తెచ్చాం. ఎమ్మెల్యేలుగా, ఎంపిలుగా, మంత్రులుగా కొత్తవాళ్లకు అవకాశం ఇచ్చాం.40 ఏళ్లు మళ్లీ తిరుగులేని శక్తిగా తెలుగువారికి సేవ చేయడానికి కొత్త నాయకత్వాన్ని తెచ్చాం. రామ్మోహన్ నాయుడును కేంద్ర మంత్రి పదవి ఇచ్చాం. మురళీ అనే జర్నలిస్టుకు, వెంటక రాజు అనే విద్యావంతుడికి, అప్పల నాయుడు వంటి కార్యకర్తలకు సీట్లు ఇచ్చి గెలిపించాం. ఈ పార్టీకి నేను ధర్మకర్తను మాత్రమే...ఎన్టీఆర్ ఇచ్చిన వారసత్వాన్ని కాపాడి..మళ్లీ భవిష్యత్ నాయకత్వాన్ని సిద్ధం చేస్తున్నాను. పార్టీ చిరస్థాయిగా ఉండాలి...తెలుగు కుటుంబం నెంబర్ 1 కావాలి. అది జరగాలంటే లోకేష్ ప్రతిపాదించిన 6 శాసనాల్లో కార్యకర్తే అధినేత అనేది చాలా కీలక అంశం. మన పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టడానికి ప్రత్యర్థి పార్టీ అనేక పన్నాగాలు పన్నుతోంది. తెలుగుదేశం ముసుగేసుకుని తప్పులు చేస్తే ముసుగుతొలగిస్తాం. ఏం చేయాలో అది చేస్తాం. వీరయ్య చౌదరి హత్య విషయంలో గాని, పల్నాడు హత్యల విషయంలో గాని ఇవే కుట్రలు బయటపడ్డాయి. వారి కుట్ర పొలిటిక్స్ కు వివేకా హత్య పెద్ద ఉదాహరణ. గుర్తు పెట్టుకోండి. వలస పక్షులు వస్తాయి....పోతాయి...అయితే అవకాశ వాదుల విషయంలో పార్టీ లీడర్లే కాదు.. కార్యకర్తలు కూడా అలెర్టుగా ఉండాలి. ఎన్నికల తరువాత వచ్చే వారిని ప్రోత్సహించవద్దు. మన కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని పార్టీ లోకి తీసుకోవద్దు. మహానాడు వేదికగా నాయకులకు ఇదే నా గట్టి సూచన. కూటమిగా ఐక్యంగా ఉందాం. 2029లో ఇప్పటికంటే అద్భుతమైన విజయం సాధిద్దాం.

# తెలుగుజాతిలో ఎన్టీఆర్ ఒక చరిత్ర

● లక్షలాది మంది కార్యకర్తల త్యాగాల ఫలితంగా టీడీపీ
● శాసన సభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్టీఆర్ ఒక నూతన ఒరవడిని సృష్టించారని శాసన సభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి అన్నారు. నటుడిగా ఉన్నత స్థానంలో ఉండి.. రాజకీయ పార్టీని ప్రారంభించి అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చారని చెప్పారు. ప్రపంచ చరిత్రలో ఏ నటుడు నటించని పాత్రలు పోషించారని, ఆ పాత్రలు ప్రజలు గుండెల్లోకి వెళ్లాయన్నారు. ఆయన పార్టీని ప్రారంభించిన నాడు సామాన్య జనం ఎన్టీఆర్ ను ఆశీర్వదించారని, చైతన్య యాత్ర చేపట్టి ప్రసంగిస్తుంటే.. ప్రజల రాతల్లో కూడా అన్నగారికోసం వేచిచూసేవారని గత అనుభవాలను గుర్తు చేశారు. ఆయన బాషా పటిమ అద్భుతం, క్రమశిక్షణలకు, నీతి నిజాయితీలకు ఆయన మారుపేరు అని కొనియాడారు. ఆయన తీసుకున్న ఆదర్శవంతమైన నిర్ణయాలు ప్రజలు మరచిపోలేరని, మహానాడు ఎలా ఉండాలో ఆనాడే అన్నగారు నిర్దేశించారని చెప్పారు. కార్యక్రమాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో చెప్పేవారని, అన్నగారికి తోడుగా నాడు చంద్రబాబు నాయుడు మమ్మల్ని గైడ్ చేస్తూ కార్యక్రమాలను విజయవంతం చేసేవారని చెప్పారు. ఇవాళ పార్టీ ఈ స్థాయిలో ఉండటానికి కార్యకర్తల బలమే కారణమని చెప్పారు. లక్షలాది మంది కార్యకర్తల త్యాగాల ఫలితంగా ఇవాళ తెలుగుదేశం పార్టీ నిలబడిందని చెప్పారు.



# పద్మశ్రీ ఉద్యమాలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నా : మంద కృష్ణ మాదిగ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందని.. ఈ అవార్డు ఉద్యమాలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ వ్యాఖ్యానించారు.
ఈ సందర్భంగా బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పద్మశ్రీ పురస్కారం ఎమ్మార్పీఎస్ శ్రేణులు, ఉద్యమానికి దక్కిన గౌరవమని, జాతికి అండగా ఉన్న సమాజానికి వచ్చిన గుర్తింపుగా భావిస్తున్నామని అన్నారు. లక్ష్యం కోసం పనిచేస్తే గుర్తింపు, గౌరవం వస్తుందనడానికి తనకు వచ్చిన పురస్కారమే నిదర్శనమని మంద కృష్ణ అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, వెంకయ్య నాయుడు, కిషన్ రెడ్డి, చంద్రబాబు.. వర్గీకరణ లక్ష్యానికి చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మంద కృష్ణ అన్నారు.
పద్మశ్రీ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, సమాజానికి రుణపడి ఉన్నామని, ఎమ్మార్పీఎస్ లక్ష్యం వర్గీకరణ అయినప్పటికీ సమాజం కోసం అనేక పోరాటాలు చేస్తున్నామని అన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలకు సంబంధం లేకుండా స్వతంత్ర్యం అనంతరం అపరిష్కృతంగా ఉన్న అంశాలపై దృష్టి పెడతామన్నారు. ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళతామని, మేధావులు, సంఘాలు, రాజకీయ వర్గాలతో చర్చించి భవిష్యత్ అజెండా రూపొందించుకుని ముందుకు వెళతామని స్పష్టం చేశారు.
దేశంలో పెండింగ్ సమస్యలపై పోరాడతామని, ఆర్ఎస్ఎస్ నుంచి ఎర్రజెండా మేధావుల వరకు అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు.

# చదువుతోనే గుర్తింపు

● ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారు ● జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోంది ● గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంది ● నిరుద్యోగులను పట్టించుకోకుండా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదు ● కేసీఆర్ ఫ్యామిలీలోని వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి
● గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని మండపడ్డారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన పాలన అందిస్తున్నామన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. బుధవారం హైదరాబాద్లోని బాబా జగజ్జీవన్రామ్ భవన్లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89% పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు. వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకు మాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్సలర్గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్గా గడ్డం ప్రసాద్ కుమార్ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటున్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు

## ప్రచారం ఇక్కడ నుంచే మొదలు పెడతా

● స్వామి ఆశీస్సులతోనే నేను ఈస్థాయిలో ఉన్నా
● శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ అభివృద్ధి పనులకు భట్టి భూమి పూజ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మి నరసింహస్వామి టెంపుల్ పున:ప్రతిష్ట మహోత్సవం అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ నిర్వహించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ. 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలను కేటాయించారు. పున:ప్రతిష్ట కార్యక్రమం అనంతరం డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. దశాబ్దాలుగా లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఆరాధ్యదైవంగా ఉందన్నారు. ప్రతి ఎన్నికల సమయంలో ప్రచారం ఇక్కడ నుంచే మొదలు పెడతా అని, స్వామి వారి ఆశీస్సులతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని చెప్పారు. దశాబ్దాలుగా లక్ష్మినరసింహ స్వామి దేవాలయం ఆరాధ్యదైవంగా ఉంది. ప్రతి ఎన్నికల సమయంలో ప్రచారం ఇక్కడ నుంచే మొదలు పెడతా. రూ. 4 కోట్ల 74 లక్షల రూపాయలు దేవాలయ అభివృద్ధి కి కేటాయించాము. మీరందరూ గెలిపిస్తేనే నేను ఉప ముఖ్యమంత్రిని అయ్యాను. రాష్ట్ర ప్రజలందరూ చల్లగా ఉండాలని ప్రజా ప్రభుత్వం మంచి పాలన అందిస్తుంది. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ పోతుంది. రాష్ట్రంలో ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణం కింద 20 వేల కోట్ల రూపాయలు ఇస్తుంది. 22 వేల కోట్ల రూపాయలు రెండు లక్షల లోపు రైతులకు రుణమాఫీ చేశాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వారికి రూ. 12 వేలు ఇస్తున్నాం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి ఎన్నికల కార్యక్రమం ఇక్కడి నుంచే మొదలు పెట్టా. శ్రీయోగనంద లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులతో నేను ఈస్థాలో ఉన్నా. లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలకు ఉండాలి. ప్రజా సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుంది. పేద ప్రజలకు గ్యాస్, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ లాంటి పథకాలు ఈ ప్రభుత్వం అందజేస్తుంది. రైతు భరోసా, రుణమాఫీ, ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం అందజేస్తుంది. పేద ప్రజలకు ఇందిరా గిరి ఆవాస్ యోజన పథకం కూడా ఉంది అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

## తెలంగాణ కాంగ్రెస్ నేతలతో మీనాక్షి నటరాజన్ సమీక్ష



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ సమావేశమయ్యారు. హైదర్గూడలోని క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఆమె సమీక్ష నిర్వహిస్తున్నారు. బుధవారం ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్, మల్కాజిగిరి లోక్సభ స్థానాల నేతలతో ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత ఆదిలాబాద్ లోక్సభ స్థానాల నేతలతో సమీక్షించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులతో మీనాక్షి నటరాజన్ విడివిడిగా సమావేశం కానున్నారు.

## జైహింద్ సభ విజయవంతం చేయాలి

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జరగబోయే జైహింద్ సభ కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిర్వహించాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్లోని కెజీఆర్ కన్వెన్షన్ హాల్లో జిల్లాకు చెందిన ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పూన శ్రీశైలం గౌడ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంది రమేష్, శేరి సతీష్ రెడ్డి, నర్సారెడ్డి భూపతిరెడ్డి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మేకల మైకెల్, అరవింద్ రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆ నివేదిక బూటకం

● బీఆర్ఎస్ మాటే అక్షర సత్యం ● ఎల్ అండ్ టీ అడిగిన ప్రశ్నతో ఇది తప్పుడు నివేదిక అని తేలింది
● ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని సీఎం రేవంత్ చెప్పడం దివాలాకోరు విధానాలకు నిదర్శనం
● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ● ఎన్డీఎస్ఏ నివేదికపై కేటీఆర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: మేడిగడ్డ బ్యారేజీకు సంబంధించి ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికను మరోసారి తప్పుబట్టారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఆ నివేదిక బూటకమని బీఆర్ఎస్ చెబుతున్న మాట వాస్తవమని తేలిందన్నారు. మేడిగడ్డ బ్యారేజి గురించి ఎన్డీఎస్ఏను ఎల్ అండ్ టీ అడిగిన ప్రశ్నతో ఇది తప్పుడు నివేదిక అని తేలిందన్నారు. ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని సీఎం రేవంత్ చెప్పడం దివాలాకోరు విధానాలకు నిదర్శనమంటూ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కేటీఆర్ విరుచుకుపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయిందన్నారు. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయిందని అన్నారు. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఏఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు లాంటిదే అని వ్యాఖ్యలు చేశారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీవల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టిందని మాజీ మంత్రి విమర్శించారు. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టుకుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా శరవేగంగా పునరుద్ధరించిన సంగతి మరిచిపోయి, మేడిగడ్డ విషయంలో మాత్రం 18 నెలలుగా మొత్తం ప్రాజెక్టునే కోల్డ్ స్టోరేజీలోకి నెట్టడం అత్యంత దుర్మార్గమన్నారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్ – బీజేపీ, ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారన్నారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలని... లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్ – బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు.

## తెలంగాణ హైకోర్టు కొత్త సీజేగా అపరేష్ కుమార్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్గా ఉన్న సుజయ్ పాల్ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

# రాష్ట్రంలో ఆర్టిఐ పనిచేస్తుందా

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుదమ్ర



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో అసలు ఆర్ టి ఐ చట్టం పనిచేస్తోందా అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ ప్రశ్నించారు. బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అసలు ఆర్టీఐ చట్టం పనిచేస్తోందా? రాష్ట్రంలో 16,000 ఆర్టీఐ అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నాయని ఉన్నారు. ఆర్ టి ఐ ద్వారా అడిగిన 27 ప్రశ్నలకు సమాధానాలు ఏవి? ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల వివరాలపై ఆర్థిక శాఖ ఎందుకు మౌనమెందుకు? కేంద్రం అందిస్తున్న నిధులపై కాంగ్రెస్ అనవసర నిందలు వేస్తూ తప్పించుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా, ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అడుగుజాడల్లో ప్రభుత్వం ఉన్న శాఖలను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం కూడా నిర్వీర్యం అయిపోయిందన్నారు. భారతదేశంలో రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టాన్ని తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ.మరి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి, గతంలో వారి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తీసుకొచ్చిన చట్టాలను అమలు చేయకూడదు అన్నట్లుగా ఏదైనా నిబంధన ఉందా? రేవంత్ రెడ్డి దీనిపైన స్పష్టం చేయాలనీ డిమాండ్ చేశారు. జనవరి 31వ తేదీకి భారతీయ జనతా పార్టీ తరవున బిజెపి తరఫున కన్సల్టెంట్ గంజి శ్రీనివాసరావు పేరుపై 27 ప్రశ్నలకు సంబంధించిన అప్లికేషన్ ఇచ్చినం అని స్పష్టం చేశారు.మేము ఫైనాన్స్ డిపార్ట్మెంట్కు ఇచ్చిన అన్ని అప్లికేషన్లకు సంబంధించి సమాధానాలు ఆర్థిక శాఖ నుంచి రావాల్సిందిగా భారతీయ జనతా పార్టీగా డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంగా ఉన్నప్పుడు కేంద్రం నుంచి తెలంగాణకు 11 లక్షల కోట్ల రూపాయలు అందినప్పటికీ, ఆ కేంద్ర సహాయం పూర్తిగా రాలేదని బీఆర్ఎస్ పార్టీ అతస్య ప్రచారం చేసిందన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అప్పులు తీసుకుంటోంది. అట్లాగే, ఫైనాన్స్ డిపార్ట్మెంట్కి మేము పెట్టిన అప్లికేషన్లు, వాటికి సంబంధించిన సమాధానాలు ఆర్థిక శాఖ నుంచి అందించాలని భారతీయ జనతా పార్టీగా మేము డిమాండ్ చేశారు.

## అనుకున్న సమయానికే
# రైతుభరోసా నిధులు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: రైతులకు మంచి రోజులు వస్తున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చిన్న రాష్ట్రం, కొత్త రాష్ట్రమైన తెలంగాణ ఆర్థిక సమస్యల్లో చిక్కుకుందని చెప్పారు. వాటిని అధిగమించి సీఎం రేవంతడ్డి రుణమాఫీ చేశారన్నారు. గతేడాది మొదటి పంట కాలంలోనే రైతుల ఖాతాల్లో రూ. 33 వేల కోట్లు వేశారన్నారు. దేశంలోనే అత్యధిక ధాన్యం సేకరించిన రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. అనుకున్న సమయానికే రైతుభరోసా నిధులు వేస్తామని హామీ ఇచ్చారు. అతి త్వరలోనే నల్గొండ జిల్లాలో పామాయిల్ పరిశ్రమ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

## బీసీలకు రిజర్వేషన్ల అమలు తరువాతే
# స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుందనీ 42 శాతం కు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదనీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అన్నారు. బుధవారం జరిగిన ఒక మీడియా సమావేశంలో గుజ్జ సత్యం మాట్లాడుతూ ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు పెంచనున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇంకోసారి పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారనీ ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. పార్టీ పరంగా టికెట్లు వద్దు - ఆ బిక్షం వద్దు హక్కు కావాలన్నారు. 'హక్కు యుంటే అన్నీ పార్టీ టికెట్లు ఇస్తారనీ పార్టీ పరంగా ఇస్తే అన్యాయం జరుగుతుందన్నారు. బీసీలకు 42 శాతం కు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వానికి ఎలాంట్ అవరోదాలు లేవన్నారు. వాస్తవంగా దాదావు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుందన్నారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదన్నారు. పరిష్కారం కాకుండా పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళ్ళడం న్యాయం కాదన్నారు. వాస్తవంగా రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందనీ, 73-74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ , యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి , అంజి జాతీయ బీసీ సంక్షేమ సంఘం సౌత్ ఇండియా ఇంచార్జ్ సూర్యనారాయణ, బీసీ నేతలు జానయ్య ,జెల్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్కు ఘన నివాళులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలుగు జాతిని, తెలుగువారి గుర్తింపుని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని జనసేన నాయకుడు ప్రేమ కుమార్ అన్నారు. ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా జనసేన నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు అట్లూరి దీపక్ చౌదరి , కొల్లూరి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు జేఎన్టీయూ దగ్గర గల నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ తారక రామారావు కళారంగాలకు బడుగు, బలహీన వర్గాలకు జీవితాంతం సేవ చేశారని , తెలుగు జాతిని తెలుగువారి గుర్తింపుని ప్రపంచానికి చాటి చూపించి తెలుగువారి గౌరవాన్ని కాపాడారని ఇటువంటి పేదల పెన్నిధి మళ్లీ మనలో పుట్టాలని కోరుకుంటూ రామారావు ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పులగం సుబ్బు ,బలిజేపల్లి శంకర్రావు, టిడిపి నాయకులు అయినంపూడి శివన్నారాయణ, ప్రవీణ్ , రవి , కిషోర్ బాబు, టిడిపి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



**సేవా కార్యక్రమాలు :** ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్టీఆర్ అభిమాని సాయిబాబా చౌదరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించడం జరిగిందని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దివంగత నేత ఎన్టీఆర్ ఎంతగానో కృషి చేశారని సాయిబాబా చౌదరి కొనియాడారు. ఎందరో మహానుభావులు అందరిలో ఎన్టీఆర్ ఎంతో గొప్పవారిని, యుగపురుషునిగా, నటునిగా, సమాజానికి ఎన్నో సేవలు అదించిన ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం తర్వాత ఎంతోమంది అభాగ్యులను ఆదుకున్నారని అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానని ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్నానని తెలిపారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్మికులకు బట్టలు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వసంత నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర నాగేశ్వరరావు, కొల్లి సత్యనారాయణ, కిలారి శ్రీనివాస్ బాబు, పద్మ, సీత, భవాని తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్తో మరోసారి హరీశ్ రావు భేటీ

● పీసీ ఘోష్ కమిషన్ నోటీసులపై చర్చించిన నేతలు
● విచారణకు వెళ్లాలా? న్యాయ పోరాటం చేయాలా? అనే దానిపై సమాలోచనలు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీఆర్ఎస్ అధినేత కేసీఆర్తో ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ఆరోపణలపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ జారీ చేసిన నోటీసుల గురించి చర్చించినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ జరువుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, ఈ నెల 20న కేసీఆర్, హరీశ్ రావులతో పాటు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్కు కూడా నోటీసులు పంపింది. పదిహేను రోజుల్లోగా కమిషన్ ముందు హాజరు కావాలని ఆ నోటీసుల్లో ఆదేశించింది. ఈ నేపథ్యంలో, మే 22న హరీశ్ రావు, కేసీఆర్తో సుమారు మూడున్నర గంటల పాటు చర్చలు జరిపారు. ఈ నోటీసుల వల్ల తలెత్తే రాజకీయ, చట్టపరమైన పరిణామాలపై వారు కూలంకషంగా చర్చించినట్లు తెలుస్తోంది. కమిషన్ ముందు హాజరు కావాలా లేక చట్టపరమైన చర్యలు తీసుకోవాలా అనే అంశంపై వారు సమాలోచనలు జరిపినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

# బంగ్లాదేశ్‌ను సైన్యం శాసించబోతుందా?

ప్రపంచ పటములో చిన్న దేశంగా కనిపిస్తున్నా, వ్యూహాత్మకంగా, భవిష్యత్తు దిశగా ఎంతో కీలకమైన స్థితిలో ఉన్న దేశం బంగ్లాదేశ్. దక్షిణ ఆసియా రాజకీయ చరిత్రలో దీని పాత్ర ముఖ్యమైనదిగా నిలుస్తోంది. కానీ ఇటీవలి కాలంలో ఈ దేశం తీవ్రమైన అంతర్గత రాజకీయ సంక్షోభానికి లోనవుతుండగా, పొరుగున ఉన్న దేశాలతో కూడిన ఘర్షణలు కూడా పెరుగుతున్నాయి. ముఖ్యంగా సెయింట్ మార్టిన్ ద్వీపం చుట్టూ మల్దీవుల పాలనకు సంబంధించి ఉద్భవించిన ఘర్షణ, బంగ్లాదేశ్లో తిరిగి సైనిక పాలన రాబోయే అవకాశాలు, భారతదేశం పాలనలో ఉన్న షేక్ హసీనా మద్దతు పరిస్థితులు బీఇవన్నీ దేశాన్ని మున్ముందు ఘాటైన మార్గంలో నడిపించనున్నాయి.

ఒకవైపు బంగ్లాదేశ్లో హసీనా హత్యా ముప్పు, విదేశీ కుట్రలు, జాతీయ భద్రత, ప్రజాస్వామ్య సంక్షోభం లాంటి అంశాలు అలజడి సృష్టిస్తుండగాబీ మరోవైపు మార్టిన్ ద్వీపంపై ఆపద్ధర్మ పరిరక్షణ పేరుతో పాకిస్తాన్, చైనా లాంటి దేశాలు కూడా మౌనంగా కాకుండా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు చరిత్ర చెబుతోంది. ఈ క్షణాల్లో భారతదేశం మళ్ళీ ఒకసారి తన స్నేహపూరిత సైనిక ప్రభావంతో బంగ్లాదేశ్ను స్థిరత వైపు నడిపించే ప్రయత్నాల్లో ఉంది.

బంగ్లాదేశ్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితులు దక్షిణాసియా భద్రతా సమీకరణాల్ని పూర్తిగా మార్చివేస్తున్నాయి. ఒకవైపు అంతర్గత రాజకీయ అస్థిరత, మరోవైపు మార్టిన్ ద్వీపంపై పెరుగుతున్న విభేదాలు, అంతర్జాతీయ రాజకీయాల్లో దేశానికి ఎదురయ్యే ఒత్తిళ్లు %-% ఇవన్నీ కలిసి ఒక క్లిష్టమైన రాజకీయ దశను తీసుకువెళ్తున్నాయి. బంగ్లాదేశ్ను స్థిరత వైపు నడిపించేందుకు భారత్ తీసుకుంటున్న యత్నాలు, ముఖ్యంగా షేక్ హసీనా ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న తీరుతో, మరోసారి సైనిక పాలన శకాన్ని నివారించాలనే ఆత్మరక్షణ చర్యలుగా ఇది అర్థమవుతోంది. 2009 నుండి అధికారంలో ఉన్న హసీనా ప్రభుత్వం ఇటీవల కాలంలో తీవ్రంగా విమర్శలు ఎదుర్కొంటోంది. పౌర హక్కుల పరిరక్షణ, ఎన్నికల పారదర్శకతపై ఆమె ప్రభుత్వంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయినప్పటికీ, భారత్ ఆమె పాలనను సమర్థిస్తోంది. భారత ప్రభుత్వం భద్రతా దృష్టికోణంలో హసీనా ప్రభుత్వాన్ని సైనికతనితనితనంగా మద్దతివ్వడమంటే, బంగ్లాదేశ్ను మరోసారి చైనా ప్రభావానికి గురికాకుండా అడ్డుకోవాలన్న వ్యూహమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

మార్టిన్ ద్వీపం చుట్టూ ఉన్న ఈ వివాదానికి చరిత్రలో పునాది ఉంది. గతంలో బ్రిటిష్ వారి కాలం నాటికే ఈ ద్వీపం వ్యూహాత్మక ప్రాధాన్యం గలదిగా గుర్తించబడింది. బ్రిటిష్ శాసనానంతరం ఇది తూర్పు పాకిస్తాన్ పరిధిలోకి వచ్చింది. అనంతరం 1971 స్వాతంత్ర్య యుద్ధానంతరం బంగ్లాదేశ్ అధికారంలోకి వచ్చింది. అయితే ఈ ద్వీపానికి సంబంధించిన సరిహద్దు స్పష్టతా లేకపోవడంతో మయన్మార్ తరచూ తమ పరిధిలోనిదే అని చెబుతూ ఉంటుంది. దీంతో రెండు దేశాల మధ్య మౌన ఘర్షణ కొనసాగుతోంది. బంగ్లాదేశ్ ఈ ద్వీపంలో సైనిక బలగాలను మోహరించటంతో మయన్మార్ సహా ఇతర దేశాలు అప్రమత్తమవుతున్నాయి. ఈ పరిణామాలకు చైనా మౌనంగా మద్దతు తెలపడం గమనార్హం.

ఇంతటి సంక్లిష్ట పరిస్థితుల్లో బంగ్లాదేశ్లో సైనిక పాలన తిరిగి వస్తుందా అనే సందేహం గాఢంగా మారుతోంది. గతంలో 1975 నుండి 1990 మధ్య కాలంలో బంగ్లాదేశ్ సైనిక పాలనను అనుభవించింది. ఆ కాలంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పూర్తిగా విచ్చిన స్థితిలో ఉండేది. ఇప్పుడు కూడా హసీనా ప్రభుత్వం పట్ల పెరుగుతున్న అసంతృప్తి కారణంగా, మళ్లీ సైనికాధిపత్యం రావచ్చున్న ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. రాజకీయ పార్టీల మధ్య పరస్పర నమ్మకం లేకపోవడం, ఇస్లామిక్ మతపరమైన మౌలికవాద భావజాలం పెరుగుతుండటం, యువతలో నిరుద్యోగం, విద్యాసంస్థల రాజకీయ కల్లోలం %-% ఇవన్నీ కలసి తిరిగి సైనిక పాలనకు దారి తీసే ప్రమాదం ఉంది.

ఇంతలో భారతదేశం, బంగ్లాదేశ్కు ఒక స్నేహపూరిత దేశంగా మాత్రమే కాకుండా, భద్రతా భాగస్వామిగా కూడా వ్యవహరిస్తోంది. ముఖ్యంగా ఈ దేశంలో చైనా, పాకిస్తాన్ ప్రభావాలను తగ్గించేందుకు, హసీనా ప్రభుత్వాన్ని ప్రోత్సహించేందుకు విస్తృత ప్రయత్నాలు చేస్తోంది. రా వంటి భారత గూఢచార సంస్థలు కూడా ఈ దేశంలో చురుకుగా ఉండటం ద్వారా వ్యూహాత్మక సమాచారం సేకరణకు మద్దతుగా నిలుస్తున్నాయి. భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ సైనికాధికారులతో కూడా సంబంధాలను మెరుగుపరుస్తూ, ఏదైనా తిరగదొరికి పరిణామం ఎదురైతే వెంటనే స్పందించేలా వ్యూహాలు రచిస్తోంది. ఈ మొత్తం పరిణామాల వల్ల బంగ్లాదేశ్ ప్రజలు తమ దేశ రాజకీయ భవితవ్యాన్ని నిర్ధారించే క్షణానికి చేరుకున్నారు. వారు ప్రజాస్వామ్యాన్ని కొనసాగించాలా? లేక భద్రత పేరుతో సైనిక పాలనకు మళ్లాలా? అనే విభేదంలో తార్కికంగా నిర్ణయం తీసుకోవాల్సిన దశకు వచ్చారు. హసీనా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే అది భారత్కు వ్యూహాత్మక విజయం కావచ్చు కానీ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏమిటన్నదానిపై సందేహాలు ఉన్నాయి.

ఇక మిలిటరీ పాలన తిరిగి వస్తే బంగ్లాదేశ్లో ఉన్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఆశలు నీరుగారిపోతాయి. సైనిక పాలన అంటే ప్రభుత్వ నియమ నిబంధనలకు అతీతంగా, ప్రజల హక్కులకు వ్యతిరేకంగా వ్యవస్థ పునర్నిర్మాణం. హసీనా ప్రభుత్వ వైఫల్యాలు కొనసాగితే, దేశంలో మిలిటరీ అధికారుల ఆధిపత్యం మళ్లీ పెరగడం ఖాయం. ఇటీవల ఆర్మీ ఆఫీసర్లు మీడియాకు దూరంగా, అంతర్గతంగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇది మిలిటరీ తిరుగుబాటుకు సంకేతంగా భావించవచ్చు.

మిలిటరీ పాలన అంటే ప్రజలపై నియంత్రణ, హక్కుల తుంగలో తొక్కటం, మీడియా స్వేచ్ఛ హరించటం. ఒకసారి మిలిటరీ పాలన బలపడితే దేశంలో ప్రజాస్వామ్యం తిరిగి రావడం చాలా కష్టం. ఇది బంగ్లాదేశ్లాంటి అభివృద్ధి చెందుతున్న దేశానికి దీర్ఘకాలికంగా భద్రతా సమస్యలతో పాటు అంతర్జాతీయ మద్దతు కోల్పోయే ప్రమాదం కలిగిస్తుంది. మార్టిన్ దీవుల వివాదం, హసీనా ప్రభుత్వానికి మద్దతుగా భారత్ ప్రవేశించడం, చైనా వ్యూహాలు, మిలిటరీ పాలన ముప్పు, ఇవి అన్ని కలసి బంగ్లాదేశ్ భవిష్యత్తును గణనీయంగా ప్రభావితం చేయబోతున్నాయి. ఒకవేళ ప్రజాస్వామ్యం కొనసాగితే బంగ్లాదేశ్ అర్ధశతాబ్దపు పురోగతిని నిలబెట్టుకోగలదు. కానీ మిలిటరీ పాలన చోటుచేసుకుంటే అది దేశానికే కాకుండా ఈశాన్య ఆసియా భద్రతా పరిమితులను కలవరపెడుతుంది. ఇది ఇండియా, చైనా, మయన్మార్, అంతర్జాతీయ వాణిజ్య మార్గాల భద్రతపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ పరిస్థితుల్లో బంగ్లా అడుగులు ఎటో వేచి చూడాల్సిందే!



# టీడీపీ నాటి నుండి నేటి వరకూ!

■ ఒక కొత్త యుగానికి ఇది ఆరంభంగా నిలిచిన రాజకీయ శక్తి గా ఎన్టీఆర్ ■ కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు ప్రత్యామ్నాయంగా 9 నెలల్లో అధికారం లోకి ■ "తెలుగు వాడి గుండెలో చెరగని ముద్ర వేసిన ఆత్మగౌరవం నినాదం ■ దేశ రాజకీయాల్లో, టెక్నాలజీ ప్రపంచంలో విప్లవాత్మక మార్పులకు చంద్రబాబు శ్రీకారం ■ పార్టీకి కొత్త తరం నాయకుడిగా రూపుదిద్దుకున్న నారా లోకేశ్

తేజస్వి
హైదరాబాద్

తెలుగు ప్రజల భవిష్యత్ ను నిర్మించే శక్తి గల పార్టీ నేతగా అవతరణ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) 1982 మే 29న ఆవిర్భవించింది. ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో వెలుగు చూడని ఒక కొత్త యుగానికి ఇది ఆరంభంగా నిలిచింది. అప్పటిదాకా కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు ప్రత్యామ్నాయం లేకుండా ప్రజలు బాధపడుతుండగా, ఎన్టీ రామారావు గారు ఒక పెద్ద మార్పును తీసుకొచ్చారు. ఆయన సినిమా రంగంలో తన నటనతోనే కాదు, సామాజిక స్పృహతో కూడిన పాత్రల ద్వారా ప్రజల హృదయాల్లో గాఢంగా మిగిలిపోయారు. అలాంటి ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావడం వల్లే ప్రజల్లో ఆశాభావం పెరిగింది.

**ఎన్టీ రామారావు యుగం:**

తెలుగుదేశం పార్టీకి నిజమైన స్థాపకుడు, ఆద్య నేత ఎన్టీఆర్. ఆయన "తెలుగు వాడు తలదించుకోకుండా బ్రతకాలంటే రాజకీయంగా కూడా ఆత్మగౌరవం ఉండాలి" అన్న నినాదంతో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఆయన నేతృత్వంలో పార్టీ మొదటి ఎన్నికలకే 1983లో విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. ఇది భారతదేశ రాజకీయ చరిత్రలోనే అరుదైన సంఘటన. ఒక కొత్త పార్టీ మొదటి ప్రయత్నంలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అపూర్వం.

ఎన్టీఆర్ పాలనలో సంక్షేమ కార్యక్రమాలు – రూ.2 కి కిలో బియ్యం, రైతులకు ఉచిత విద్యుత్, వైద్యసేవలు – ప్రజలకు ఎంతో ఉపశమనాన్ని కలిగించాయి. ఆయన పాలనలో పరిపాలనా వ్యవస్థలో పారదర్శకత, రాజకీయం అంటే సేవ అని ప్రజల్లో నమ్మకం పెరిగింది.

**చంద్రబాబు నాయుడు యుగం:**

ఎన్టీఆర్ అనంతరం, 1995లో చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు చేపట్టారు. ఆ కాలంలో దేశ రాజకీయాల్లో, టెక్నాలజీ ప్రపంచంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. చంద్రబాబు గారు ఆ మార్పులకు అనుగుణంగా పాలనను ఆధునీకరించి, ఆంధ్రప్రదేశ్ను దేశంలో ముందంజలో నిలిపే ప్రయత్నం చేశారు. హైదరాబాద్ను ఐటీ హబ్గా మలచడం, ఇన్వెస్టర్లకు ప్రోత్సాహం ఇవ్వడం, డిజిటల్ పాలనకు బీజం వేయడం ఆయన విశేష సాధనలలో ముఖ్యమైనవి. ప్రజల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ఆయన అనేక ప్రాజెక్టులు – హైవేలు, నీటి పథకాలు, విద్యుత్ రంగ అభివృద్ధి – ప్రారంభించారు. 2004 తర్వాత విపక్షంలోకి వెళ్లిన టీడీపీ, 2014 ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం చంద్రబాబు గారి పాలనలో అమరావతి రాజధాని నిర్మాణం, వ్యవసాయ రంగానికి మద్దతు, విద్యుత్ సమస్యల పరిష్కారం వంటి రంగాల్లో పురోగతి సాధించారు.

**లోకేశ్ – యువత నేతగా ఎదుగుతున్న నాయకుడు:**

ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి కొత్త తరం నాయకుడిగా నారా లోకేశ్ ఉద్భవించారు. చంద్రబాబు కుమారుడైన లోకేశ్, ఆర్థిక విద్యతో పాటు పరిపాలనా అనుభవం కూడా సంపాదించారు. టీడీపీ యువజన విభాగం – తెలుగుయువత – ద్వారా యువతలోకి ఆయన ప్రవేశించారు. మంత్రిగా పనిచేసిన కాలంలో సమాచార సాంకేతిక రంగ అభివృద్ధికి ఆయన కృషి చేశారు. 2023, 2024 మధ్యలో యువగళం పాదయాత్ర ద్వారా లోకేశ్ ప్రజల్లోకి వెళ్లారు. గ్రామాలకి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నూతన నాయకత్వాన్ని ప్రజల మదిలో రేకెత్తించారు. మానవీయత, పౌర అవసరాలపై అవగాహన కలిగిన నాయకుడిగా ఎదుగుతున్నారు. మహానాడు తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఒక కీలక ఘట్టంగా నిలిచింది. పలు మార్పులు, ఆశలు, ఆశయాలతో కూడిన ఈ మహానాడు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. పార్టీకి గత కొన్నేళ్లుగా ఎదురవుతున్న ఒడిదుడుకులను అధిగమించి, తిరిగి ప్రజల మద్దతు పొందేందుకు తీసుకోవలసిన మార్గాన్ని ఈ మహానాడు సుస్పష్టంగా పేర్కొంది. ప్రజలతో మమేకమైన విధానాలను చర్చిస్తూ, పార్టీ యొక్క దిశానిర్దేశానికి ఒక స్పష్టతను అందించడమే కాకుండా, నూతన శక్తిని ప్రేరేపించింది.

ఈసారి మహానాడు నిర్వహణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది నారా లోకేశ్ నాయకత్వం. ఆయన యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో తిరిగి నమ్మకాన్ని కలిగించేందుకు గట్టి ప్రయత్నం చేశారు. ఆ నమ్మకాన్ని కొనసాగించేందుకు, ఈ మహానాడులో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. పార్టీని నూతన తరం వైపు తీసుకెళ్లేందుకు, యువతలో ఆశలు నూరిపోసేందుకు ఆయన తీసుకున్న మార్గాలు ఈ సమావేశంలో స్పష్టంగా కనిపించాయి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలన్న దృక్పథం ఈ సమావేశాన్ని ప్రజల మధ్య మరింత సానుభూతితో కలిపింది.

మహానాడు వేదికగా టీడీపీ ప్రకటించిన ఆరు అంశాల కార్యాచరణ ప్రతి వర్గాన్ని ఆకట్టుకుంది. మహిళలకు గౌరవం, యువతకు అవకాశాలు, రైతులకు భరోసా, పేదలకు సంరక్షణ, పార్టీ కార్యకర్తల సేవలకు గుర్తింపు, తెలుగు సంస్కృతికి పరిరక్షణ – ఈ అంశాలన్నీ పార్టీ సామాజిక బాధ్యతను స్పష్టంగా తెలియజేశాయి. ఈ విధానాలు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే పరిమితం కాకుండా, నిజంగా ప్రజల అవసరాలను పూరించేందుకు ఉద్దేశించినవిగా స్పష్టమయ్యాయి. నారా లోకేశ్ ప్రతిపాదించిన విధానం, ఆయన ప్రసంగంలో వ్యక్తమైన పటుత్వం పార్టీ భవిష్యత్తుపై ఆశాజనకంగా చేసింది.

ఈ మహానాడు వేదికగా చంద్రబాబు నాయుడు గారి ఆత్మవిశ్వాసం మరి యు రాజకీయ దృష్టి మరింత స్పష్టంగా ప్రతిఫలించాయి. గత పాలనలో టీడీపీ అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రస్తావన, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై విశ్లేషణ, భవిష్యత్తులో తీసుకోబోయే చర్యలపై రూపురేఖలు ఈ సభలో బలంగా చర్చించబడ్డాయి. నారా చంద్రబాబు తన అనుభవాన్ని, ప్రజల పట్ల ఉన్న బాధ్యతను స్పష్టంగా ప్రజల ముందు ఉంచారు. ఇది కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నూరిపోసింది. ముఖ్యంగా రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తీసుకోవాల్సిన వ్యూహాలను ఆయన చక్కగా వివరించారు.

ఈ మహానాడు వేదికగా పార్టీ కార్యకర్తలకు విశేష గౌరవం లభించింది. వారి సేవలను గుర్తించటం, భవిష్యత్తులో పార్టీ విజయానికి వారి పాత్ర ఎంత ముఖ్యమో స్పష్టంగా తెలియజేయటం ద్వారా టీడీపీ తామెప్పుడూ కార్యకర్తల బలం మీద ఆధారపడే పార్టీ అని మరోసారి నిరూపించింది. గ్రామస్థాయి కార్యకర్తల నుంచి జిల్లా స్థాయిలోని నాయకుల వరకు అందరికీ నూతన ఉత్సాహాన్ని, ప్రేరణను ఈ మహానాడు ఇచ్చిందని చెప్పవచ్చు.

తెలుగు సంస్కృతి, భాష, విలువలను పరిరక్షించేందుకు పార్టీ తీసుకుంటున్న కృషి కూడా ఈ మహానాడులో ముఖ్యంగా చర్చించబడింది. నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో తెలుగు సాంప్రదాయాన్ని నిలబెట్టేందుకు టీడీపీ చేపట్టబోయే కార్యక్రమాలు, విద్యా విధానాల్లో స్థానిక భాషకు ప్రాధాన్యత ఇవ్వాలన్న సంకల్పం వేదికపై వినిపించింది. ఈ అంశం ప్రజల హృదయాలను తాకేలా ఉండటం పార్టీకి భవిష్యత్లో మంచి ఫలితాలను తెచ్చిపెట్టే అవకాశముంది. ఏదేమైనప్పటికీ మహానాడుతో తెలుగు దేశం పార్టీ ఇంకా బలపడుతుంది. లోకేష్ కి తండ్రికి తగ్గ తనయుడిగా ఎదగడానికి కూడా ఇది మంచి అవకాశం.

ఈరోజుల్లో మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు, పరిపాలనా నైతికతను ఆశిస్తున్నారు. ఇదే సమయంలో టీడీపీ పునరుత్థాన ప్రయాణం ప్రజల మనసులను తాకుతోంది. పార్టీ శక్తివంతమైన స్థాయి నుంచి విరామం తీసుకున్నా, మళ్లీ అదే ఉత్సాహంతో, ప్రజల సహకారంతో తిరిగి వెలుగులోకి వస్తోంది. ఇది రాజకీయాల్లో ఓ అద్భుత పునరావృతం.

తెలుగుదేశం పార్టీ కేవలం ఓ రాజకీయ పార్టీ కాదు – ఇది ఒక ఉద్యమం, ఒక భావజాలం, ఒక అభివృద్ధి నినాదం. ఇది ఒక తరానికి మార్గ దర్శకం, మరో తరానికి ఆశాభారం. పార్టీ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది. లోకేశ్ నేతృత్వంలో పార్టీ కొత్త పుంతలు తొక్కుతుంది. ప్రజల విశ్వాసం, నాయకుల స్పష్టత, కార్యకర్తల నిబద్ధత %-% ఇవన్నీ కలసి టీడీపీని తిరిగి గెలుపు పథంలోకి తీసుకొస్తున్నాయి.

అంతిమంగా చెప్పాలంటే, తెలుగుదేశం పార్టీ గతంలో గెలిచింది. ఓడింది కూడా. కానీ ఈ ఓటములు ఆ పార్టీని బలహీనపరచలేదు, బలం గా నిలిపాయి. ఎందుకంటే ఇది ప్రజల అభిమానం గల పార్టీ. ఇది తెలుగుజాతికి గర్వకారణమైన పార్టీ. మరియు తెలుగు ప్రజల భవిష్యత్ ను నిర్మించే శక్తి గల పార్టీ.

# జపాన్ ను దాటుతూ 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

■ మొదటి స్థానంలో అమెరికా, 2వ స్థానంలో చైనా, 3వ స్థానంలో జర్మనీ ■ దేశీయ వినియోగం పెరగడం, ప్రభుత్వాల నిరంతర నిధుల విడుదలతో తాజా స్థితి ■ అభివృద్ధి చెందిన దేశంగా నిలవడానికి మనదైన ప్రత్యేక నైపుణ్యత కలిగిన యువశక్తి కీలకం ■ 2025 - 26లో భారత ఆర్థిక వ్యవస్థ 6.2 శాతం వృద్ధి రేటును నమోదుకు అంచనా ■ 2028 కన్న ముందుగానే భారత్ 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందే అవకాశం

ప్రపంచ దేశాల్లో నాలుగవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని నీతి ఆయోగ్ సిఈఓ బి వి ఆర్ సుబ్రహ్మణ్యం ప్రకటించడం భారతీయులకు ఒక మహాద్భుత కానుకగా నిలుస్తున్నది. నిన్నటి వరకు మొదటి స్థానంలో అమెరికా, 2వ స్థానంలో చైనా, 3వ స్థానంలో జర్మనీ, 4వ స్థానంలో జపాన్, 5వ స్థానంలో భారత్ నిలిచాయని, నేడు 4వ స్థానంలో ఉన్న జపాన్ను వెనక్కి నెట్టి 4వ స్థానానికి భారత్ చేరడం జరిగిందని "ఐఎంఎఫ్ వరల్డ్ ఎకనమిక్ అవుట్లుక్" నివేదిక ఆధారంగా నీతి ఆయోగ్ బాధ్యులు ప్రకటించడం హర్షదాయకం. రానున్న 2.5 నుంచి 3.0 ఏండ్లల్లో, అనగా 2028 నాటికి, జర్మనీని కూడా వెనక్కి నెట్టి 5.5 ట్రిలియన్ల వ్యవస్థను నమోదు చేసుకొని 3వ స్థానానికి భారత్ ఎదగడం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. 2025లో జర్మనీ వృద్ధి రేటు జీరో ఉందని, 2026లో 0.9 శాతం మాత్రమే పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. 2025 ఏప్రిల్లో భారత జిడిపీ 4.19 ట్రిలియన్ల యూఎస్ డాలర్లకు చేరుతూ జపాన్ను దాటడం (4.187ట్రిలియన్ యూఎస్ డాలర్లు) జరిగిందని ప్రకటించారు. భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా (6 శాతం అభివృద్ధి రేటుతో) పెరుగుదలను నమోదు చేస్తున్నట్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**భారత తలసరి వార్షిక ఆదాయం :**

ఐఎంఎఫ్ వివరాల ప్రకారం భారత తలసరి ఆదాయం 2013 - 14లో 1,438 యూఎస్ డాలర్లు ఉండగా 2025లో రెట్టింపు పెరిగి 2,880 డాలర్లకు చేరడం జరిగిందని స్పష్టం అవుతున్నది. ప్రైవేట్ వినియోగం, గ్రామీణాభివృద్ధి ఆధారంగా 2025 - 26లో భారత ఆర్థిక వ్యవస్థ 6.2 శాతం వృద్ధి రేటును నమోదు చేయవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిర్వచనం ప్రకారం పౌరుల తలసరి వార్షిక ఆదాయం 14,005 డాలర్లు ఉండాలని, భారత్లో కూడా తలసరి వార్షిక ఆదాయం ఆ స్థాయికి చేరి భారత్ కూడా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేరుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. నీటితో ఆయోగ్ "వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్ ఏ 2047" నివేదిక ఆధారంగా 2047 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ 30 ట్రిలియన్ డాలర్లకు చేరి వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యాలను అధిగమిస్తుందని వివరిస్తున్నారు. వికసిత్ భారత్ ఏ 2047 లక్ష్యాలను సుసాధ్యం మ్యాక్రో-ఎకనమిక్ గోల్స్, పౌరుల సాధికారత పెంచడం, సుస్థిర ఆర్థికాభివృద్ధికి చేయూత, టెక్నాలజీ - ఇన్నొవేషన్ లీడర్షిప్, గ్లోబల్ లీడర్, విశ్వ బంధు, న్యాయపరమైన భద్రత/పాలన అందించడం లాంటివి దోహదపడతాయని అంచనా వేస్తున్నారు.

ప్రపంచంలోనే 10 అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన దేశాలు:

ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థల్లో 30.507 ట్రిలియన్ డాలర్లతో అమెరికా ప్రథమ స్థానంలో ఉన్నది. 19.231 ట్రిలియన్ డాలర్లతో 2వ స్థానంలో చైనా, 4.744 ట్రిలియన్ డాలర్లతో జర్మనీ, 4.187 ట్రిలియన్ డాలర్లతో 4వ స్థానంలో భారత్, 4.186 ట్రిలియన్ డాలర్లతో 5వ స్థానంలో జపాన్, 3.839 ట్రిలియన్లతో యూకె 6వ స్థానం, 3.211 ట్రిలియన్ డాలర్లతో 7వ స్థానంలో ఫ్రాన్స్, 2.422 ట్రిలియన్లతో 8వ స్థానంలో ఇటలీ, 2.225 ట్రిలియన్లతో 9వ స్థానంలో కెనడా, 2.125 ట్రిలియన్ డాలర్లతో 10వ స్థానంలో బ్రెజిల్ దేశాలు నిలిచాయి. 2025లో ప్రపంచ అభివృద్ధి రేటు 2.8 శాతం ఉండగా, 2026లో 3 శాతానికి చేరవచ్చని తెలుస్తున్నది.

ఇతర దేశాలతో పోల్చితే భారత ఆర్థిక వ్యవస్థ గణనీయంగా పెరగడానికి కారణాలుగా దేశీయ వినియోగం పెరగడం, ప్రభుత్వాల నిరంతర నిధుల విడుదల, సుస్థిరమైన విదేశీ వాతావరణం, ద్రవ్యోల్బణం అదుపులో ఉండడం, ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యం ఇవ్వడం, పెట్టుబడుల ఆకర్షణ, పిఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్, ఉత్పత్తి ఆధార ప్రోత్సాహాలు ఇవ్వడం లాంటి అంశాలు ప్రధానంగా దోహదపడుతున్నాయి. 2047 నాటికి యువభారతం అభివృద్ధి చెందిన దేశంగా నిలవడానికి మనదైన ప్రత్యేక నైపుణ్యత కలిగిన యువశక్తిని సక్తమంగా వినియోగించుకోవాలి. 2028 కన్న ముందుగానే భారత్ 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిలవాలని కోరుకుందాం, మనలో ప్రతి ఒక్కరం దానిని సుసాధ్యం చేయడానికి కృషి చేద్దాం.

# ఐరాస శాంతి పరిరక్షకుల అంకితభావం అభినందనీయం

ప్రపంచవ్యాప్తంగా పలు యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలు, పర్యావరణ విపత్తులు వ్యాపించిన సంధి కాలంలో మనం ఉన్నాం. ఇలాంటి సంక్షోభ ప్రాంతాల్లో సామాన్య ప్రజలు పడే బాధలు వర్ణనాతీతం. ప్రమాదకర, ప్రాణాపాయ దుస్థితుల్లో చావు, బతుకుల మధ్య బతుకులు ఈడుస్తున్న పిల్లలు, మహిళలు, సామాన్య ప్రజలను ఆదుకోవడానికి ఐరాస చొరవతో శాంతి పరిరక్షణకు దళాలను (పీస్‌కీపర్స్) ఏర్పాటు చేసి ప్రపంచ నలుమూల సంక్షోభ మంటల్లో చిక్కుకున్న అభాగ్యులను ఆదుకోవడం 29 మే 1948 నుంచి ప్రారంభమైంది. ఈ మహత్తర కార్యక్రమానికి గుర్తుగా ప్రతి ఏట 29 మే రోజున ప్రపంచదేశాలు "అంతర్జాతీయ ఐరాస శాంతి పరిరక్షకుల దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ యూఎన్ పీస్‌కీపర్స్" పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 ఇంటర్నేషనల్ డే ఆఫ్ యూఎన్ పీస్‌కీపర్స్ ఇతివృత్తంగా "శాంతి పరిరక్షకుల భవిష్యత్తు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరిగింది. శాంతి పరిరక్షణ దళాల్లో ఎంపిక చేసిన పౌరులు, మిలటరీ, పోలీసు సిబ్బంది పాల్గొనడం జరుగుతున్నది. ఇప్పటి వరకు ఐరాస దాదాపు 77 శాంతి పరిరక్షణ దళాలను వివిధ సంక్షోభ ప్రాంతాలకు పంపించడా జరిగిందని గమనించాలి.

**శాంతి పరిరక్షకుల త్యాగాలు మరువలేనివి:**

అత్యంత ప్రమాదకర వాతావరణాల్లో ప్రాణాలకు తెగించి అమూల్య సేవలను అందిస్తున్న శాంతి పరిరక్షకుల సేవలను గుర్తించడంతో పాటు తమ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన త్యాగధనులను గుర్తు చేసుకోవడానికి ఈ వేదిక వినియోగపడుతున్నది. నేటికీ 68,000 శాంతి పరిరక్షకులు ప్రపంచవ్యాప్తంగా తమ సేవలను విస్తరించడా జరుగుతోంది. అదే విధంగా ఇప్పటి వరకు దాదాపు 4,400 మంది శాంతి పరిరక్షకుల విధి నిర్వహణలో తమ ప్రాణాలను సహితం కోల్పోయారు. చావు కోరల్లో చిక్కుకొని బిక్కు బిక్కున జీవితాలు గడుపుతున్న అభాగ్యులకు ఆశా దీపాలుగా శాంతి పరిరక్షకులు నిలుస్తున్నారు. లైబేరియా, నమీబియాల నుంచి కాంబోడియా వరకు ఆకలి కోరల్లో చిక్కిన బడుగు జీవులకు ఆపన్నహస్తం అందిస్తున్న శాంతి పరిరక్షకుల సేవలు గాజా, ఉక్రెయిన్ లాంటి యుద్ధ క్షేత్రాలకు చెందిన ప్రజలు/పిల్లలు/మహిళలకు కూడా శాంతి పరిరక్షక దళాలు గొడుగులు పట్టడం చూస్తున్నాం.

మన పరిసర పౌర సమాజంలో కూడా ఆకలి కోరల్లో చిక్కి అలమటిస్తున్న అభాగ్యుల ఎందరో ఉన్నారని గమనించి మనం కూడా అవసరార్థులకు చేయూతను ఇవ్వడానికి ప్రయత్నాలు చేద్దాం. కొన ఊపిరిలో ఉన్న జీవచ్ఛవాలకు ఊపిరి పోద్దాం. నిత్యజీవితంలో మనం కూడా శాంతి పరిరక్షకులమని చేతల్లో రుజువు చేసుకుందాం.

# అందాల పోటీలను నిషేధించాలి

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ 2025 పోటీలపై నిరసనలతో పాటు అంతే తీవ్రంగా విమర్శలు వెలువెత్తుతూనే ఉన్నాయి. మొత్తంగా 'అందాల పోటీలను రద్దు చేయాలి' అని అంటూ మహిళా సంఘాలు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆందోళనలు నిర్వహించారు. నిరసనలు తెలియజేయకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీసులు ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) జాతీయ కన్వీనర్ వి.సంధ్యని ఏకంగా గృహ నిర్బంధానికి గురిచేయడమే కాకుండా అనేక మంది మహిళా సంఘాల నాయకురాలను మరియు కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసి ప్రజాందోళనల మేరకు విడుదల చేశారు. ఎన్నికల్లో మహిళలకి తాయిలాలు ప్రకటించి వారి ఓట్లతోనే గద్దెనెక్కి అంతిమంగా వారి పైననే నిర్బంధం కొనసాగించడం నిర్బంధ పాలనకు నిదర్శనంగా నిలుస్తుంది అని చెప్పవచ్చు.

రాష్ట్రంలో ఒకపక్క హామీలు అమలుకు నోచుకోకపోగా మరోపక్క మరెన్నో సమస్యలు తిష్ట పరచుకుని ఉండగా ప్రభుత్వం వాటిని విస్మరించి నిర్బంధాన్ని ప్రయోగించి మొండి పట్టుదలతో అందాల పోటీలను నిర్వహిస్తూనే ఉంది. కాని ఈ అందాల పోటీల నిర్వహణ వలన పేద మరియు మధ్య తరగతి ప్రజలకు ఒరిగేది ఏమి లేదు. 'ప్రపంచ సుందరి కిరీటాన్ని సాకారం చేసుకోవాలనే లక్ష్యంతో మే 7 నాడు హైదరాబాద్ చేరుకున్న 24 ఏళ్ల మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ ఇటీవల ఆ అందాల పోటీల నుంచి మధ్యలోనే నిష్క్రమించడం ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది అని చెప్పవచ్చు.

ఈ రకంగా 72 ఏండ్ల ప్రపంచ సుందరి పోటీల్లో ఇంగ్లండ్ నుంచి ఓ పోటీదారు అర్థాంతరంగా పోటీ మధ్యలోనే వైదొలగడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. మిల్లా మాగీ అందాల పోటీలలో తాను ఎదుర్కొన్న అవమానాలను బ్రిటీష్ మీడియాతో తీవ్రమైన మనోవేదనతో వ్యక్తీకరించడాన్ని ప్రతి ఒక్కరిని తీవ్రంగా కలచివేసింది అని చెప్పవచ్చు. 'మిస్ వరల్డ్ పోటీలు విలువలతో కూడి ఉంటాయి అని నేను భావించాను. సమాజంలో మార్పు కోసం ముఖ్యంగా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలిచి ప్రపంచ కిరీటం సాధించాలన్న ఆశతో నేను ఈ పోటీల్లో పాల్గొనడానికి వెళ్ళాను. కాని ఊహించని అనుభవాలు ఎదురయ్యాయి. ఏదో ఆటబొమ్మలా కూర్చోవాల్సి వచ్చింది. ఏదో వినోదం పండించడానికే వచ్చినట్టు నిర్వాహకులు నన్ను చూశారు. ధన్యవాదాల పేరుతో ధనవంతులైన కొందరు మధ్య వయసు మగవారిని ఎంటర్టైన్ చేయమని నాకు చెప్పారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఈవినింగ్ గౌనులు ధరించి విపరీతమైన మేకప్ వేసుకొని ఉండాలి. నిర్వాహకుల వ్యవహారాలతో కొన్ని రోజుల పాటు నాకు నిద్ర కూడా పట్టలేదు. నన్ను మరియు ఇతర పోటీదారులను వారు అంగడి సరుకుగా చూశారు. అంతిమంగా నేను ఒక వేశ్య అనుకునే స్థాయికి నన్ను దిగజారేలా చేశారు. ఇంకా ఇలాంటి అనేక చేదు అనుభవాలు నేను చెప్పుకోలేని తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. అక్కడ కొనసాగడానికి నా నైతికత ఒప్పుకోలేదు. ఈ అనైతిక వ్యవహారాలు నచ్చకపోవడం వల్లే నేను అందాల పోటీల నుంచి విరమించుకున్నాను' అని మిల్లా మాగీ బ్రిటీష్ టాబ్లాయిడ్ 'ది సన్' మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేయడం నేడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. మిస్ ఇంగ్లండ్ కిరీటాన్ని సాధించిన మిల్లా మాగీని ఇలా పురుషాధిక్యత సవాల్ విసురుతుంటే ఇక సామాన్య మహిళల పరిస్థితులు మరెంత తీవ్రంగా ఉండగలవో ఊహించవచ్చు. అయితే 'మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలు నిరాధారమైనవి. యు.కె పత్రికా కథనాలు వాస్తవ దూరం. అవి మిస్ వరల్డ్ సంస్థ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. భారత్లో పోటీ జరుగుతున్న సమయంలో మిల్లా మాగీ చాలా సంతోషంగా ఉన్నారు. వాటికి సంబంధించిన వీడియోలు కూడా విడుదల చేశాం. తన తల్లి ఆరోగ్యం క్షీణించిందని మిల్లా మాగీ చెప్పడంతోనే పోటీల నుంచి వైదొలగడానికి ఆమెకు అనుమతినిచ్చాం' అని మరోవైపు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సి.ఇ.ఓ, చైర్పర్సన్ జూలీ మోర్లే పేర్కొనడం గమనార్హం. ప్రజల నుండి వెలువెత్తిన విమర్శల కారణంగా మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన తెలంగాణ ప్రభుత్వం ఆమె ఆరోపణల్లో నిజానిజాలను తేల్చేందుకు సీనియర్ ఐ.పి.ఎస్ అధికారిణి శిఖా గోయల్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని కమిటీని ఏర్పాటు చేయడం శుభపరిణామం.

– జె.జె.సి.పి. బాబూరావు, 94933 19690

సూర్య
హైదరాబాద్
గురువారం
29 మే 2025



# బిజినెస్

## అకికి లండన్‌ను ప్రారంభించిన బాగ్జోన్ లైఫ్ స్టైల్స్



ముంబై, : బ్యాగులు మరియు ఉపకరణాల ప్రపంచంలో మూడు దశాబ్దాలకు పైగా నైపుణ్యంతో, బాగ్జోన్ లైఫ్స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, దాని అత్యంత అర్థవంతమైన పరిణామాన్ని ఆవిష్కరించడంతో, నేటి మహిళకు సమకాలీన లగ్జరీ హ్యాండ్బ్యాగ్ బ్రాండ్ అయిన అకికి లండన్ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. కొత్త బ్రాండ్ ఆధునిక ప్రపంచ డిజైన్లను చేతివృత్తుల వారసత్వంతో సంపూర్ణంగా మిళితం చేసే హ్యాండ్బ్యాగ్ల తొలి కలెక్షన్ ను పరిచయం చేస్తోంది, ఆలోచనాత్మక పనితనం మరియు వ్యక్తిత్వాన్ని వేడుక జరుపుకుంటుంది.

"అకికీతో, మేము వైట్ స్పేసేస్ లోకి ప్రవేశిస్తున్నాము. చాలా హ్యాండ్బ్యాగులు ప్రధానంగా వర్క్వేర్ , యుటిలిటీ-ఆధారిత డిజైన్పై దృష్టి సారించినప్పటికీ, అకికీ యొక్క స్టేట్మెంట్ పీస్లు సారాంశం మరియు ప్రభావం యొక్క క్షణాల కోసం రూపొందించబడ్డాయి, ఆలోచనాత్మకమైన, చక్కగా రూపొందించబడిన , శాశ్వత ముద్రను మిగిల్చే నేటి విలాసవంతమైన మహిళకు వాటిని అందిస్తున్నాయి. ఈ ఆవిష్కరణ మాకు ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది, ఇది వారసత్వాన్ని ఆవిష్కరణతో అనుసంధానిస్తుంది. మహిళలు తమ నిజస్వరూపాన్ని వ్యక్తీకరించడానికి శక్తినిస్తుంది" అని బ్యాగ్జోన్ లైఫ్స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్లో డిజిటల్ %డ% కమ్యూనికేషన్స్ హెడ్ శ్రీ నిశాంత్ బక్లివాల్ అన్నారు.

## సాక్ట్రీమ్‌తో రాపిడో భాగస్వామ్యం



రోడ్డు భద్రత మరియు అత్యవసర సంసిద్ధతను పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగులో, భారతదేశంలోని అతిపెద్ద రైడ్-షేరింగ్ ప్లాట్ఫామ్ అయిన రాపిడో, భారతదేశంలోని 16 నగరాల్లో 1000 మందికి పైగా కెప్టెన్లకు (బైక్, ఆటో మరియు క్యాబ్) బేసిక్ లైఫ్ సపోర్ట్ శిక్షణను అందించడానికి సొసైటీ ఫర్ అడ్వాన్స్ క్లినికల్ అండ్ థెరప్యూటిక్ ఎమర్జెన్సీ మెడిసి న్ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ప్రపంచ అత్యవసర వైద్య దినోత్సవం నాడు ప్రారంభించబడిన ఈ చొరవ, ప్రాణాలను కాపాడడంలో ప్రథమ ప్రతిస్పందనదారులు పోషించే కీలక పాత్రను దృష్టిలో ఉంచుకుంటుంది. రోడ్లపై నిరంతరం వారి ఉనికి కారణంగా, ప్రమాదాలు లేదా ఆరోగ్య సంబంధిత సంఘటనలను చూసే వారిలో రాపిడో కెప్టెన్లు తరచుగా ముందుగా ఉంటారు. కెప్టెన్లకు కార్డియోపల్మోనరీ రిససిటేషన్ మరియు ప్రథమ చికిత్సలో శిక్షణ ఇవ్వబడుతుంది, వృత్తిపరమైన సహాయం వచ్చే వరకు వైద్య అత్యవసర పరిస్థితులకు సమర్థవంతంగా స్పందించడానికి వారిని సన్నద్ధం చేస్తుంది. ఈ శిక్షణ దశలవారీగా అందుబాటులోకి వస్తోంది, మొదటి దశలో బెంగళూరు, ఢిల్లీ, చెన్నై, కోల్కతా, హైదరాబాద్, జైపూర్, లక్నో, అహ్మదాబాద్, భువనేశ్వర్, విజయవాడ, డెహ్రాడూన్, మైసూర్, సూరత్, వడోదర, భోపాల్ మరియు వైజాగ్లోని కెప్టెన్లు ఉన్నారు. రాబోయే నెలల్లో ఈ చొరవను మరిన్ని ప్రదేశాలకు విస్తరించడానికి ప్రణాళికలు జరుగుతున్నాయి.

"మా కెప్టెన్లు కేవలం మొబిలిటీ భాగస్వాములు మాత్రమే కాదు - వారు మా నగరాల నిర్మాణంలో అంతర్భాగం" అని రాపిడో సహ వ్యవస్థాపకుడు అరవింద్ సంకా అన్నారు. భాగస్వామ్యం, చలనశీలత పాయింట్ నుండి పాయింట్ కి చేరుకోవడం కంటే ఎక్కువగా ఉంటుందని మా నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది - ఇది సమాజంలో భాగం కావడం మరియు అది ముఖ్యమైనప్పుడు ముందుకు సాగడం గురించి. మా కెప్టెన్లను ప్రాణాలను రక్షించే నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం ద్వారా, మా రోడ్లను సురక్షితంగా మార్చడం మరియు సంరక్షణ సంస్కృతిని నిర్మించడం వైపు మేము అర్థవంతమైన అడుగు వేస్తున్నాము. మా నగరాల్లోని రోజువారీ హీరోలకు సాధికారత కల్పించే చొరవకు నాయకత్వం వహించడం మాకు గర్వకారణం" అని సాక్టమ్ అధ్యక్షుడు డాక్టర్ లోకేంద్ర గుప్తా అన్నారు.

## 30 నుండి అమెజాన్ ఫ్యాషన్ 'వార్డ్ రోబ్ రిఫ్రెష్ సేల్'



బెంగళూరు : అమెజాన్ ఫ్యాషన్ తన 16వ వార్డ్రోబ్ రిఫ్రెష్ సేల్ ను ప్రక టించింది, ఇది మే 30 నుండి జూన్ 4 వరకు కొనసాగుతుంది, ఇది 4 లక్షలకు పైగా స్టైల్స్తో కూడిన అత్యంత విస్తృతమైన బ్రాండ్ పోర్ట్ఫోలియోను కలిగి ఉంది, "అమెజాన్ ఫ్యాషన్లో, మేము మీకు విస్తృతమైన బ్రాండ్ల సేకరణ, ట్రెండింగ్ స్టైల్స్ మరియు ఉత్తేజకరమైన కొత్త లాంచ్లను అందిస్తున్నాము - ఇవన్నీ అమెజాన్ యొక్క నమ్మకం మరియు సౌలభ్యంతో గొప్ప విలువతో ఉన్నాయి. వార్డ్రోబ్ రిఫ్రెష్ సేల్ యొక్క 16వ ఎడిషన్తో, కస్టమర్లు విస్తృత శ్రేణి ట్రెండీ దుస్తులు, ప్రీమియం గడియారాలు, చిక్ హ్యాండ్బ్యాగులు, ఎడ్జీ స్నీక ర్లు మరియు మరిన్నింటిని అన్వేషించవచ్చు. మా క్యూరేటెడ్ ఎంపికలు దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి ఫ్యాషన్ ఔత్సాహికుడి అవసరాలను తీరుస్తాయి, అమెజాన్ ఫ్యాషన్ యొక్క విస్తృత ఆఫర్లతో వారి లుక్ను పూర్తి చేయడం సులభం చేస్తాయి," అని అమెజాన్ ఫ్యాషన్ ఇండియా డైరెక్టర్ నిఖిల్ సిన్హా అన్నారు.

### ఎయిర్ ఇండియా ప్రచారం

## 'దేర్ ఈజ్ యాన్ ఎయిర్ అబౌట్ ఇండియా'




ఎయిర్ ఇండియా 'దేర్ ఈజ్ యాన్ ఎయిర్ అబౌట్ ఇండియా' అనే కొత్త ప్రచారాన్ని ఆవిష్కరించింది, ఇది ధైర్యంగా, ఆనందంగా, నమ్మకంగా మరియు ప్రతిధ్వనించేలా ఉత్సాహభరితంగా ఉండే కొత్త భారతదేశానికి నివాళి. ఓఓహెచ్ విభాగం, ప్రింట్ ప్రకటనలు మరియు అద్భుతమైన డిజిటల్ ఫిల్మ్తో కూడిన ఈ ప్రచారం, ఎయిర్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా తీసుకు వెళ్లడానికి గర్వంగా ఉన్న ఒక దేశం యొక్క సారాంశాన్ని సంగ్రహి స్తుంది. సృజనాత్మక ఏజెన్సీ మెక్కాన్తో భాగస్వామ్యంతో భావనాత్మకంగా రూపొందించబడి నిర్మించబడిన ఈ డిజిటల్ చిత్రం యొక్క కేంద్ర భాగం ప్రఖ్యాత సంగీత దర్శకురాలు స్నేహ ఖాన్వాల్కర్ స్వరపరిచిన రాప్-శైలి సౌండ్ట్రాక్, వర్ధమాన రాప్ కళాకారిణి ఆర్య జాధావో గాత్రాలతో. ఈ చిత్రం లయబద్ధమైన కథ చెప్పడం, పదునైన పరివర్తనలు మరియు అద్భుతమైన దృశ్యాలను మిళితం చేస్తుంది - సందడిగా ఉండే మెట్రోల నుండి మారుమూల ప్రాంతాల వరకు భారతదేశం యొక్క ఆత్మను సంగ్రహిస్తుంది.

ప్రతి బీట్ మరియు పద్యం భారతదేశం యొక్క విభిన్న సాంస్కృతిక ఫాబ్రిక్ను - దాని రంగులు, వంటకాలు, సంఘాలు మరియు ఆశయాలను కలిపి అల్లుతాయి. సాంప్రదాయ ప్రదర్శనలు మరియు ఆధ్యాత్మిక ఉద్దేశ్యాల నుండి ఆధునిక స్కైలైన్‌లు మరియు ప్రపంచ ఆకాంక్షల వరకు, కథనం "భారతదేశం గురించి ఒక ఎయిర్ ఉంది" అనే శక్తివంతమైన పల్లవితో ముగుస్తుంది మరియు ఎయిర్ ఇండియా దానిని ప్రపంచవ్యాప్తంగా తీసుకువెళ్లడానికి గర్వంగా ఉంది. 2022లో టాటా గ్రూప్‌లోకి తిరిగి వచ్చిన తర్వాత, ఎయిర్ ఇండియా ఐదు సంవత్సరాల పరివర్తన - విహాన్.ఏఐ - మధ్యలో ఉంది - ఇది కొత్త భారతదేశం యొక్క ఆకాంక్షలకు సరిపోయే ప్రపంచ స్థాయి ప్రపంచ విమానయాన సంస్థగా పరిణామం చెందింది.

భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్లలో ఒకటి, ఇక్కడ గత దశాబ్దంలో విమానాశ్రయాల సంఖ్య రెట్టింపు అయింది మరియు గత సంవత్సరం 350 మిలియన్లకు పైగా ప్రయాణికులు గగనతలంలోకి ఎక్కారు. భారతదేశం యొక్క వెచ్చదనం, ఆశయం మరియు స్ఫూర్తిని ప్రతిబింబించే ప్రపంచ స్థాయి విమానయాన సంస్థను ఎయిర్ ఇండియా నిర్మిస్తోంది. దీని కోసం, ఎయిర్‌లైన్ 570 కొత్త విమానాలను ఆర్డర్ చేసింది, దాని లెగసీ ఫ్లీట్ కోసం %వి%400 మిలియన్ల రెట్రోఫిట్ ప్రోగ్రామ్‌లో ఉంది మరియు భారతీయ విమానయాన పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో భాగంగా, ఇది దక్షిణాసియాలో అతిపెద్ద విమానయాన శిక్షణ అకాడమీని ఏర్పాటు చేసింది

## రాంరాజ్ కాటన్ మరియు దుష్యంత్ శ్రీధర్ మధ్య కొత్త ఆధ్యాత్మిక వారసత్వం, సాంస్కృతిక సహకారం




సంప్రదాయ దృక్పథం యొక్క సకాలంలో కలయికలో, రామరాజ్ కాటన్ గౌరవనీయ పండితుడు మరియు సాంస్కృతిక ప్రముఖుడు దుష్యంత్ శ్రీధర్తో కలిసి ఆచార్య పంచకచం వేష్టిని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఒక ముఖ్యమైన చొరవను ప్రారంభించారు - ఆచార్య పంచకచం వేష్టి అనేది ఒకే ఉద్దేశ్యంతో తయారు చేయబడిన వస్త్రం - ఆధ్యాత్మిక వంశాలకు నివాళి అర్పించడం మరియు జ్ఞానం మరియు ధర్మ మార్గాన్ని అనుసరించే ధరించేవారికి ఉత్సవ వస్త్రంగా మారడం. వివరణాత్మక మరియు స్వచ్ఛతతో తయారు చేయబడిన వేష్టి కేవలం దుస్తులు ధరించే వస్తువు కాదు, కానీ ఉద్దేశ్య ప్రకటన, శాశ్వత సంప్రదాయంతో ఒకరి అనుబంధానికి సంకేతం. శాంతాయన ధర్మంపై లోతైన జ్ఞానం మరియు విస్తృతమైన పట్టు మరియు పురాతన జ్ఞానాన్ని సమకాలీన ఔచిత్యంలోకి అనువదించడంలో ఆయనకున్న బహుమతితో, దుష్యంత్ శ్రీధర్ భారతీయ ఇతిహాసాలు మరియు గ్రంథాలపై అంతర్దృష్టితో కూడిన ఉపన్యాసాల ద్వారా తరతరాలుగా ప్రేక్షకులను ప్రేరేపిస్తాడు మరియు నిమగ్నం చేస్తాడు, సాంస్కృతిక పరిరక్షణ రంగంలో ఆయనను ఒక విశిష్ట స్వరంగా ఉంచుతాడు. అతని ప్రమేయం యాదృచ్ఛికం కాదు. భారతదేశ పవిత్ర సంప్రదాయాలను సమ కాలీన స్పృహలోకి ఆలోచనాత్మకంగా తీసుకువస్తూ వాటిని నిలబెట్టడానికి మరియు జరుపుకోవడానికి రామరాజ్ కాటన్తో పంచుకున్న నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. ఆచార్య పంచకచం వేష్టి అనేది ఆధ్యాత్మిక వంశాలకు నివాళులర్పించడానికి మరియు జ్ఞానం మరియు ధర్మ మార్గాన్ని అనుసరించే ధరించేవారికి ఉత్సవ వస్త్రంగా మారడానికి ఏకాభిప్రాయంతో తయారు చేయబడిన వస్త్రం. వివరాలు మరియు స్వచ్ఛతతో తయారు చేయబడిన వేష్టి కేవలం దుస్తులు ధరించే వస్తువు కాదు, కానీ ఉద్దేశ్యం ప్రకటన - శాశ్వత సంప్రదాయంతో ఒకరి అనుబంధానికి సంకేతం. శాంతాయన ధర్మంపై లోతైన జ్ఞానం, విస్తృతమైన పట్టు, ప్రాచీన జ్ఞానాన్ని సమకాలీన లోకి అనువదించడంలో ఆయనకున్న ప్రతిభతో, దుష్యంత్ శ్రీధర్ భారతీయ ఇతిహాసాలు మరియు గ్రంథాలపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగాల ద్వారా తరతరాలుగా ప్రేక్షకులను ప్రేరేపిస్తాడు మరియు నిమగ్నం చేస్తాడు, సాంస్కృతిక పరిరక్షణ రంగంలో ఆయనను ఒక విశిష్ట స్వరంగా ఉంచుతాడు. ఆయన ప్రమేయం యాదృచ్ఛికం కాదు. భారతదేశ పవిత్ర సంప్రదాయాలను సమర్థించి, జరుపు కు నేందుకు, వాటిని సమకాలీన స్పృహలోకి ఆలోచనాత్మకంగా తీసుకురావ డానికి రామరాజ్ కాటన్తో పంచుకున్న నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. ఆచార్య పంచకచం వేష్టి ఈ నీతికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆధ్యాత్మిక ఆచారాలు, మతపరమైన వేడుకలు మరియు సాంస్కృతికంగా ముఖ్యమైన సమావేశాల కోసం జాగ్రత్తగా రూపొందించబడిన వేష్టి, భక్తి, క్రమశిక్షణ మరియు గుర్తింపుకు చిహ్నంగా మారడానికి దాని భౌతిక రూపాన్ని అధిగమించింది. ఆచారం వ్యక్తీకరణగా మాత్రమే కాకుండా, ధర్మం కొనసాగింపుగా ఆచార దుస్తులలో ప్రామాణికతను కోరుకునే వారికి, ఈ సేకరణ గౌరవనీయమైన స్థానాన్ని ఆక్రమించింది. ఇక్కడ వారసత్వం దాని స్వరాన్ని ఫాబ్రిక్ ద్వారా కనుగొంటుంది మరియు విశ్వాసం గర్వంగా ధరిస్తారు.

కె.ఆర్. మాట్లాడుతూ, "రామ్రాజ్ కాటన్ అనేది వేష్టికి పర్యాయపదం. భారతదేశం అంతటా 4,000 రకాల వేష్టులను తయారు చేసి విక్ర యి స్తాము. వీటిలో, పంచకచం వేష్టి ని ప్రత్యేకంగా గురువులు మరియు ఆచార్యుల కోసం తయారు చేస్తారు. ఈ ఉత్పత్తిని ఆంధ్రప్రదేశ్ మరియు దక్షిణ భారతదేశం దాటి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నప్పుడు, దుష్యంత్ శ్రీధర్ సహజ ఎంపిక. భారతీయ సంప్రదా యాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేయడంలో ఆయన అంకిత భావం ఆయనను ప్రతిష్టాత్మకమైన ఆచార్య పంచకచం వేష్టికి ఆదర్శవం తమైన బ్రాండ్ అంబాసిడర్గా చేసింది. భారతీయ సంస్కృతి మరియు ధర్మాన్ని పరిరక్షించడంలో ఆయన నిబద్ధత, పురాతన జ్ఞానాన్ని ఆధునిక జీవితం తో అనుసంధానించే సామర్థ్యంతో కలిపి, మా బ్రాండ్ను సంపూర్ణంగా సూచిస్తుంది" అని ఆయన అన్నారు. "ఆచార్య పంచకచం వేష్టి కేవలం సాంప్రదాయ దుస్తులు మాత్రమే కాదుబీ ఇది మన వారసత్వానికి చిహ్నం, పవిత్రమైన మరియు పండుగ సందర్భాలలో ధరిస్తారు. ప్రతి భారతీయుడు తన మూలాలను ఆత్మలో మాత్రమే కాకుండా వారి దుస్తులలో కూడా గౌరవించాలని నేను ఆహ్వానిస్తున్నాను."

దుష్యంత్ శ్రీధర్ ఇలా అన్నారు, "పార్వతి దేవి వెయ్యి పేర్ల సారాంశం గురించి శివుడిని అడిగినప్పుడు, ఆయన 'రాముడు' అని మాత్రమే సమాధానం ఇచ్చారు. ఆ స్ఫూర్తితో, రామరాజ్ కాటన్ 'రామ' అనే పవిత్ర నామాన్ని కలిగి ఉండటానికి అద్వితీయంగా ఆశీర్వదించబడిన బ్రాండ్. కాలక్రమేణా, మనకు ఈ భూమిని నడిచిన అనేక మంది ఆచా ర్యులు ఉన్నారు. ఆది శంకరులు, రామానుజుడు, వేదాంత దేశికుడు, మధ్వాచార్యుడు మరియు ఇటీవల, పూజ్యమైన కాంచి మహాపెరియవ అందరూ ఈ మార్గంలో నడిచి మనకు మార్గం చూపించారు. రామరాజ్ కాటన్ వారి ఆచార్య వేష్టుల ద్వారా అటువంటి వంశాన్ని గౌరవించడం నిజంగా గర్వకారణం. మన సంస్కృతిని పెంపొందించడానికి మరియు ప్రోత్సహించడానికి, నేటి యువత అటువంటి సాంప్రదాయ దుస్తులను స్వీకరించి, మన పూర్వీకులు జీవించిన విలువలను నిలబెట్టాలని నేను నమ్ముతున్నాను." అన్నారు

## నష్టాల్లో ముగిసిన సూచీలు.. రాణించిన ఎల్ఐసీ షేర్లు

### సెన్సెక్స్ 239 పాయింట్లు, నిఫ్టీ 73 పాయింట్లు చొప్పున నష్టం




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలున్నప్పటికీ.. బ్లాక్డీల్స్, ప్రైమరీ మార్కెట్లో పెరిగిన యాక్టివిటీ మూలంగా నిధులు తరలివెళ్లాయి. దీంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాల్లో ముగిశాయి. రోజంతా ఓ మోస్తరు స్థాయిలో కదలాడి చివరికి నష్టాల్లో స్థిరపడ్డాయి. ఎఫ్ఎంసీజీ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

సెన్సెక్స్ ఉదయం 81,457.61 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,551.63) ఫ్లాట్గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,244.02 - 81,613.36 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 239 పాయింట్ల నష్టంతో 81,312.32 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 73.75 పాయింట్ల నష్టంతో 24,752.45 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం 85.37గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, హెచ్సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.61 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,317 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**ఎల్ఐసీ షేర్లు పైకి:** ఎల్ఐసీ షేర్లు నేడు దూసుకెళ్లాయి. మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.19,013 కోట్ల నికర లాభాన్ని (38 శాతం) కంపెనీ నమోదు చేసిన నేపథ్యంలో కంపెనీ షేర్లు ఉదయం 9 శాతం మేర లాభపడ్డాయి. చివరికి బీఎస్ఈలో రూ. 69.30 లాభంతో (7.96 శాతం) రూ.940 వద్ద ముగిశాయి. ఎన్ఎస్ఈలో రూ.69.50 (7.98 శాతం) లాభంతో రూ.940.75 వద్ద స్థిరపడ్డాయి.

**ఐటీసీ షేర్లు పతనం:** ఐటీసీలో బ్రిటీష్ మల్టీనేషనల్ బీఏటీ పీఎల్సీ 2.3 శాతం మేర తన వాటాలను బ్లాక్ డీల్ ద్వారా విక్రయించిన నేపథ్యంలో కంపెనీ షేర్లు పతనం అయ్యాయి. ఆరంభంలో 5 శాతం మేర క్షీణించాయి. చివరికి ఎన్ఎస్ఈలో 2.97 శాతం నష్టంతో రూ.421 వద్ద ముగిశాయి.

## నెక్స్ట్రాకర్ 10 గిగా వాట్ సోలార్ ట్రాకర్ మైలురాయి




హైదరాబాద్, మే 28 , 2025 : అధునాతన సౌరశక్తి పరిష్కారాలలో ప్రపంచ అగ్రగామి అయిన నెక్స్ట్రాకర్ ఏ భారతదేశంలో 10 గిగావాట్ల సోలార్ ట్రాకర్ విస్తరణలను అధిగమించిందని ఈరోజు వెల్లడించింది. ఇది దాని మార్కెట్ నాయకత్వాన్ని మరియు దేశంలో వేగవంతమైన సౌర విద్యుత్ స్వీకరణను మరింత బలోపేతం చేసే ఒక ప్రధాన మైలురాయి. ఈ వృద్ధికి ప్రతిస్పందనగా, నెక్స్ట్రాకర్ హైదరాబాద్లో కొత్త 80,000 చదరపు అడుగుల కార్యాలయం , పరిశోధన మరియు అభివృద్ధి సౌకర్యంతో తన అడుగుజాడలను విస్తరిస్తోంది, ఈ ప్రాంతం అంతటా వినియోగదారులకు సేవలందించే దాని దీర్ఘకాలిక నిబద్ధతను , భారతదేశం యొక్క క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును బలోపేతం చేస్తుంది.

గత త్రైమాసికంలోనే 1.8 గిగా వాట్ ప్రాజెక్టులు జోడించడంతో, నెక్స్ట్రాకర్ యొక్క ఇండియా పోర్ట్ఫోలియో ఇప్పుడు 10 గిగా వాట్ కంటే ఎక్కువగా చేరింది, ఇది సౌర విద్యుత్ స్వీకరణలో వేగవంతమైన వృద్ధిని నొక్కి చెబుతుంది. ఇటీవలి ప్రాజెక్టు విజయాలలో అనంతపురంలో రెన్యూ తో 305 మెగా వాట్ ప్రాజెక్ట్ తో పాటుగా దేశవ్యాప్తంగా కీలకమైన ఈపిసి (ఇంజనీరింగ్, సేకరణ మరియు నిర్మాణ సంస్థలు) లతో భాగస్వామ్యం ద్వారా 1.5 గిగా వాట్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఇది భారతదేశంలో అధిక-వృద్ధి చెందుతున్న సౌర ప్రాంతాలలో నెక్స్ట్రాకర్ యొక్క విస్తరిస్తున్న కార్యకలాపాలను వెల్లడి చేస్తుంది.

అనంతపురం ప్రాజెక్ట్ కోసం నెక్స్ట్రాకర్ తో భాగస్వామ్యం గురించి రెన్యూ గ్రూప్ ప్రెసిడెంట్ - సోలార్ ప్రాజెక్ట్స్ - తయారీ, సంజయ్ వర్గీస్ మాట్లాడుతూ "మా సౌర ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడంలో భాగస్వామిగా నెక్స్ట్రాకర్ ను మేము స్వాగతిస్తున్నాము. పునరుత్పాదక శక్తిలో మా కార్యకలాపాలను విస్తరించడం కొనసాగిస్తున్నందున, ఈ తరహా భాగస్వామ్యాలు ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని పెంచడంలో మరియు ఈ రంగం

### నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియాతో

## తెలంగాణ సర్కార్ - ఉయ్ హబ్ ఎంఓయు




నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు వి హబ్ ఫౌండేషన్, తెలంగాణ ప్రభుత్వం చొరవతో మహిళా వ్యవస్థాపకుల హబ్ ఫౌండేషన్, పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమాలు ద్వారా ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడానికి, %NSE ఎమర్జ్ ప్లాట్ఫామ్ - ఎమిర్జ్ ని ఉపయోగించి ఐపిఓ విధానం ద్వారా నిధుల సేకరణ కోసం మహిళల నేతృత్వంలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలలో అవగాహనను వ్యాప్తి చేయడానికి మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఎఫ్ సిఐరంగంలో విద్యార్థుల నైపుణ్య కార్యక్రమాన్ని అమలు చేయడానికి, మహిళలు మరియు మహిళల నేతృత్వంలోని సంస్థలకు సాధికారత కల్పించడానికి ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేశాయి. ఈ అవగాహన ఒప్పందం తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , డి. శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వ గ్రామీణాభి వృద్ధి & పచ్చాయతి రాజ్, ు ఐటిఇ & సి, ఐ అండ్ సి మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ దానసరి అనసూయ సీతక్క సమక్షంలో ఈరోజు హైదరాబాద్లో ఎన్ఎస్ఇ చీఫ్ బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీ శ్రీరామ్ కృష్ణన్ మరియు శ్రీమతి సీతా పల్ల చోళ్ల (సిఇఒ, వి హబ్ ఫౌండేషన్) మధ్య జరిగింది.

ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వంలోని సెక్షన్ 8 లాభాపేక్షలేని సంస్థ వి హబ్ ఫౌండేషన్తో కలిసి ఎన్ఎస్ఇ, ఆర్థిక అక్షరాస్యత మరియు పెట్టుబడి దారుల అవగాహనను వ్యాప్తి చేయడానికి సెమినార్లు, శిబిరాలు, నాలెడ్జ్ సెషన్లు, రోడ్ షోలు, వర్క్షాప్ల ద్వారా అవగాహన డ్రైవ్ నిర్వహిస్తుంది. ఎన్ఎస్ఇ ఎమర్జ్ ప్లాట్ఫామ్లో నిధుల సేకరణ కోసం మరియు లిస్టింగ్ ప్రక్రియలో హ్యాండ్హోల్డ్ కంపెనీలకు మహిళల నేతృత్వంలోని ఎంఎస్ఎంఇకి మార్గనిర్దేశం చేయడం కూడా మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ అవగాహన ఒప్పందం మహిళలకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలతో సాధికారత కల్పించడం మరియు బిఎఫ్ఎస్ఐ రంగంలో వారి ఉపాధి సామర్థ్యాన్ని పెంచడం కూడా లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ ప్రభుత్వ ఐటిఈ - ఐ అండ్ సి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సంజయ్ కుమార్ మాట్లాడుతూ "ఈ ముఖ్యమైన చొరవకై భారత జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్తో సహకరించడానికి మేము సంతోషిస్తున్నాము. మహిళా వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడం, ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం మరియు మహిళలకు అర్థవంతమైన నైపుణ్య అవకాశాలను సృష్టించడం అనేవి మరింత సమ్మిళితమైన మరియు స్థితిస్థాపక ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి కీలకమైన దశలు. ఈ భాగస్వామ్యం ఎంఎస్ ఎంఈలు మరియు పెట్టుబడిదారులకు మద్దతు ఇవ్వడమే కాకుండా తెలంగాణ అంతటా మహిళల విజయాన్ని సాధించడం మరియు స్థిరమైన ఆర్థిక వృద్ధిని నడిపించడం అనే మా విస్తృత దృక్పథానికి అనుగుణంగా ఉంటుంది". అన్నారు.

## 2025 ఫ్లాగ్‌షిప్ కిల్లర్ రియల్ మే జిటి 7 సిరీస్




న్యూ ఢిల్లీ : భారతీయ యు వతలో అత్యంత ప్రజాదరణ పొందిన స్మార్ట్ఫోన్ బ్రాండ్ రియల్ మే, ఈరోజు పారిస్‌లో దాని ప్రపంచవ్యాప్తంగా లాంచ్‌కు అనుగుణంగా భారతదేశంలో దాని అత్యంత ఎదురు చూస్తున్న రియల్ మే జిటి 7 సిరీస్‌ను ఆవిష్కరించింది. ఈ ఆవిష్కరణ గురించి రియల్‌మే ప్రతినిధి మాట్లాడుతూ, "రియల్‌మే జిటి 7 సిరీస్‌తో, 2025 లో ఫ్లాగ్‌షిప్ కిల్లర్‌గా ఉండటం అంటే ఏమిటో మేము పునర్నిర్వచించుకుంటున్నాము. ఇది కేవలం అగ్రశ్రేణి స్పెక్స్ గురించి మాత్రమే కాదు, నేటి యువత ఆకాంక్షలతో ప్రతిధ్వనించే విధంగా శక్తి, తెలివితేటలు మరియు చేతిపనులను మిళితం చేసే పూర్తి అనుభవాన్ని అందించడం గురించి. ఆస్టన్ మార్టిన్ ఫార్ములా వన్ బృందంతో కలిసి సృష్టించబడిన మా డ్రీమ్ ఎడిషన్ ప్రారంభం నుండి,ఏఐ ప్లానర్ మరియు ఐస్‌సెన్స్ గ్రాఫేన్ కూలింగ్ వంటి ఆవిష్కరణల వరకు, ప్రతి వివరాలు సరిహద్దులను అధిగమించడానికి రూపొందించబడ్డాయి. ప్రీమియం అనుభవాలను అందుబాటులోకి తీసుకురావడానికి, కోరదగినదిగా మరియు నిస్సందేహంగా పనితీరు-ఆధారితంగా చేయడానికి, అత్యాధునిక సాంకేతికతను ప్రజాస్వామ్యీకరించడానికి మా ప్రయాణంలో జిటి 7 సిరీస్ ఒక సాహసోపేతమైన అడుగు." అన్నారు.

## రా మ్యాంగో పోర్టో చీరలో నటి సమంత ప్రభు



నటి సమంత ప్రభు ఇటీవల రా మ్యాంగోస్ పోర్టో చీరలో కనిపించారు. ఇది ఆర్ట్ డెకో ఉద్యమం నుండి ప్రేరణ పొందిన ఒక అద్భుతమైన ముక్క. ఇది 1920లలో ఉద్భవించి 1930లలో అభివృద్ధి చెందిన అలంకార కళలు మరియు వాస్తుశిల్పం యొక్క ప్రముఖ శైలి. ఆర్ట్ డెకో లక్షణమైన శైలీకృత రూపాలు మరియు నిర్మాణ మూలాంశాలను ప్రతిబింబిస్తూ, పోర్టో చీర సహజ శాటిన్ సిల్క్లో రూపొందించబడింది మరియు అద్భుతమైన రేఖాగణిత వంపు స్కాలోప్డ్ పల్లూను కలిగి ఉంటుంది. ఈ వివరాలు సున్నితమైన బంగారు జరీ చేతితో ఎంబ్రాయిడరీ చేసిన సరిహద్దుతో ఉన్నతీకరించబడ్డాయి. ఇది సమిష్టికి కాలాతీత అధునాతనతను తెస్తుంది. సాంప్రదాయ రాజస్థానీ చోలి నుండి తీసుకోబడిన సహజ పట్టులో అజ్మీర్ బ్లౌజ్తో లుక్ పూర్తి చేయబడింది. బ్లౌజ్ 'గోటా' ఉపయోగించి హైలైట్ చేయబడిన చారలతో అలంకరించబడింది. ఇది ఫాబ్రిక్పై మెటల్ రిబ్బన్ ముక్కలను ఎంబ్రాయిడరీ చేసే క్లిష్టమైన అప్లిక్యూ టెక్నిక్.

## విశాఖ లో విస్తరించిన బిఎస్ హెచ్




వైజాగ్ : ప్రీమియం గృహోపకరణాలలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బిఎస్హెచ్ హౌస్ గెరాటే జిఎంబిఏహెచ్ అనుబంధ సంస్థ అయిన బిఎస్హెచ్ హోమ్ అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, వ్యూహాత్మక భాగస్వాములతో సన్నిహిత సహకారం ద్వారా విశాఖపట్నంలో ప్రీమియం గృహోపకరణ అనుభవాన్ని పెంచడానికి కట్టుబడి ఉంది. ఆక్సిజన్ టవర్స్, మోనార్క్ విండ్స్ మరియు ఫ్లోరా హిల్ సైడ్ వంటి ఉన్నత స్థాయి నివాస సముదాయాల అభివృద్ధితో పాటు, సముద్రానికి ఎదురుగా ఉన్న విల్లాల సంఖ్య పెరుగు తున్నందున, విశాఖపట్నం హై-ఎండ్ రియల్ ఎస్టేట్కు ప్రధాన కేంద్రం గా వేగంగా అభివృద్ధి చెందుతోంది. తమ జీవనశైలిని సమున్నతం చేసే ప్రీమియం, డిజైన్-ఆధారిత, సాంకేతికంగా అధునాతన ఉపకరణాల పరిష్కారాలను కోరుకునే వివేకవంతమైన వినియోగదారులకు తగిన సేవలను అందించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని ఈ పరివర్తన బిఎస్హెచ్ కు అందిస్తుంది. ఈ కార్యక్రమం గురించి బ్రాండ్ మార్కెటింగ్ హెడ్ పినాకి గుప్తా మాట్లాడుతూ, "బిఎస్హెచ్ వద్ద , గొప్ప డిజైన్ , తెలివైన సాంకే తికత రోజువారీ జీవితాన్ని మెరుగుపరుస్తాయని మేము విశ్వసిస్తున్నాము. విశాఖపట్నం వంటి నగరంలో - ప్రీమియం హౌసింగ్లో వేగవంతమైన పెరు గుదల, పెరుగుతున్న డిజైన్ స్పృహ , నాణ్యత మరియు ఆవిష్కరణలకు విలువ నిచ్చే వినియోగదారులు - సిమెన్స్ ఉత్పత్తి శ్రేణితో వంటగది పరివర్తన యొక్క తదుపరి తరంగానికి నాయకత్వం వహించడానికి అద్భుతమైన అవకాశం ఉంది. మా అంతర్నిర్మిత సిమెన్స్ ఉపకరణాలు వారి నివాస స్థలాలలో సజావుగా డిజైన్, స్మార్ట్ కార్యాచరణ మరియు ప్రపంచ ప్రమాణాలను కోరుకునే ఇంటి యజమానుల కోసం రూపొందించబడ్డాయి" అని అన్నారు.

# హమాస్ కీలక నేత మహ్మద్ సిన్వర్ హతం

## హమాస్ సీనియర్ నేత మహ్మద్ సిన్వర్ హతమైనట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడి

: హమాస్ కీలక నేత మహ్మద్ సిన్వర్ హతమయ్యాడు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. అయితే, గాజాపై ఇజ్రాయెల్ సైన్యం బుధవారం జరిపిన దాడుల్లో సిన్వర్ మరణించినట్లు సమాచారం. తాజా పరిణామాలపై నెతన్యాహు మాట్లాడుతూ.. ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందిన హమాస్ నేతల జాబితాను ప్రకటించారు.మహ్మద్ సిన్వర్ లక్ష్యంగా ఇజ్రాయెల్ సైనిక దళాలు బుధవారం దాడులు జరిపాయి. ఈ క్రమంలో ఖాన్ యూనిస్లోని యూరోపియన్ ఆసుపత్రి భూగర్భ మౌలిక సదుపాయాలపై వైమానిక దాడులు చేపట్టాయి. యుద్ధ విమానాలతో డజన్ల కొద్దీ బాంబులు వదిలాయి. ఈ ఘటనలో 16 మంది చనిపోగా.. 70 మందికి గాయాలైనట్లు గాజా ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లోనే మహ్మద్ సిన్వర్ కూడా మృతి చెందినట్లు తెలుస్తోంది. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్ సోదరుడే మహ్మద్ సిన్వర్. హమాస్ మిలటరీ వింగ్ సారథి డెయిఫ్ మృతి తర్వాత ఆ బాధ్యతలను మహ్మద్ సిన్వర్ చేపట్టాడు. అనంతరం తన సోదరుడు యాహ్యా మరణానంతరం హమాస్ టాప్ కమాండర్గా ఎదిగాడు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ మెరుపుదాడి సూత్రధారిగా ఉన్న యాహ్యా సిన్వర్ గతేడాది మృతిచెందగా.. తాజాగా ఇతడు కూడా హతమయ్యాడు. అంతకుముందు.. హమాస్ అధినేతగా ఉన్న ఇస్మాయెల్ హనియే గతేడాది జులైలో ఇరాన్లోని టెహ్రాన్ బాంబు పేలుడు ఘటనలో హతమైన విషయం తెలిసిందే.



# 14 పంటలకు మద్దతు ధర పెంపు

■ ఎంఎస్పీ కోసం రూ.2.7లక్షల కోట్లు కేటాయింపు ■ రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లు ■ అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా నిర్ణయం ■ బద్వేల్-నెల్లూరు 4లేన్ రోడ్డు అభివృద్ధికి ఆమోదం ■ కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు ■ క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్




డిల్లీ: కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఖరీఫ్ సీజన్లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025-26 ఖరీఫ్ సీజన్కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10-11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్పీ భారీగా పెంచినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్పీ కోసం రూ.2.7లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లుతో పాటు అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

మరోవైపు, ఏపీలోని బద్వేల్- నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది.

**ఏ పంటకు ఎంఎస్పీ ఎంత పెంచారంటే..**

వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్పై కనీస మద్దతు ధర(%మీూ%) కేంద్రం పెంచింది. వీటిలో వరి సాధారణ, గ్రేడ్- ఏలకు రూ.69 పెంచగా.. జొన్నలు రూ. 328బీ సజ్జలు రూ.150బీ రాగులు రూ.596బీ మొక్కజొన్న రూ.175బీ కందిపప్పు రూ.450బీ పెసర రూ.86బీ మినుములు రూ.400బీ వేరుశెనగ రూ.480బీ పొద్దుతిరుగుడు రూ.441బీ సోయాబీన్ రూ.436బీ కుసుమలు రూ.579బీ వలిశలు (గడ్డినువ్వులు) రూ.820బీ పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధరను పెంచారు.



**ఆ పంటలకు మార్జిన్ ఎంతంటే?**

రైతులకు వారి ఉత్పత్తి వ్యయం కంటే, ఎక్కువ మార్జిన్ ఉండేలా కేంద్రం నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా సజ్జ (63 శాతం), మొక్కజొన్న (59 శాతం), కంది (59 శాతం), మినపప్పు (53 శాతం) మార్జిన్ ఉంటుందని అంచనా. మిగిలిన పంటలకు కనీస ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం ఎక్కువ మార్జిన్ ఉంటుందని అంచనా. "ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం పప్పు ధాన్యాలు, నూనె గింజలు, పోషక తృణధాన్యాలను కాకుండా ఇతర పంటల సాగును బాగా ప్రోత్సహిస్తోంది. ఆ పంటలకు అధిక ఎంఎస్పీని అందిస్తోంది" అని కేంద్రం తెలిపింది.

**వడ్డీ రాయితీ కూడా** కేంద్ర కేబినెట్ రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లు కేటాయించింది.

# ట్రంప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మస్క్ గళం

## ట్రంప్ తో 'బ్రోమాన్స్' ముగిసిందా.. అంటూ కథనాలు



వాసింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తన విజయానికి సంపూర్ణ మద్దతు అందించిన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన పాలకవర్గంలో కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ శాఖ సారథిగా నియమించి ప్రత్యేక అధికారాలు కూడా కల్పించారు. కాగా.. ట్రంప్ ప్రభుత్వం ఇటీవల ఓ బిల్లుకు రూపకల్పన చేసింది. దీనిపై మస్క్ స్పందిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం వినిపించారు. ఈ బిల్లుకు అధిక బడ్జెట్ కేటాయించాల్సి వస్తుండడం వల్ల.. ప్రభుత్వ ఖర్చులు తగ్గించాలనే డోజ్ ఆశయాలకు అది గండి కొడుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు.

ఇప్పటి వరకు ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి డోజ్ తీసుకున్న చర్యలు ఈ నిర్ణయంతో వృథా అవుతాయని మస్క్ నిరాశ వ్యక్తం చేశారు. దీంతో వీరి మధ్య ఉన్న 'బ్రోమాన్స్' ముగిసిందా? అని పలు అంతర్జాతీయ మీడియా వర్గాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అయితే జూన్ 1న ప్రసారం కానున్న ఓ ఇంటర్వ్యూలో మస్క్ మాట్లాడిన అంశాలపై పూర్తి సమాచారం తెలిసే అవకాశం ఉంది. తాజాగా ట్రంప్ యంత్రాంగం రూపొందించిన బిల్లు వల్ల దేశంలో ద్రవ్యలోటు పెరుగుతుంది. అయితే ఎన్నికల సమయంలో ట్రంప్ దేశంలో ద్రవ్యలోటును తగ్గిస్తానని ప్రజలకు హామీ ఇచ్చి..ఇప్పుడు ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడంపై అమెరికాలోని మదుపరులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఎలాన్ మస్క్ ఈ బిల్లుపై నిరాసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది.

**అలా జరిగితే.. కెనడాకు గోల్డెన్ డోమ్ ఫ్రీ: ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు**

డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా అధికారం చేపట్టాక మస్క్ను డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (%ణూ+జు%) శాఖ సారథిగా నియమించారు. ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులు, ప్రభుత్వశాఖల్లో వృథా ఖర్చులు తగ్గించడమే ఈ విభాగం పని. ప్రభుత్వ ఖర్చులను తగ్గించడంలో భాగంగా ఇది అనేకమంది ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపునకు అమెరికా ప్రభుత్వానికి సూచనలు చేసింది. దీంతో ప్రభుత్వంలో మస్క్ జోక్యం ఎక్కువగా ఉంటుందనే విమర్శలు తలెత్తినప్పటికీ ట్రంప్ వాటిని ఖండిస్తూ వచ్చారు.

# మోడీకి శశిథరూర్ చంచాగిరి

■ థరూర్ పై కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ధ్వజం ■ బీజేపీకి సూపర్ స్పోక్స్ పర్సన్ గా మారారని విమర్శ ■ సైనిక ఆపరేషన్లను మోడీ సొంత ప్రచారానికి వాడుకుంటున్నారని ఆరోపణ



న్యూఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ఇప్పుడు సొంత పార్టీ నేతల నుంచే తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. భారత ప్రభుత్వానికి చెందిన ఒక అఖిలపక్ష బృందానికి సారథి హోదాలో ఆయన ప్రస్తుతం విదేశాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా తాజాగా పనామా సిటీలో థరూర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ఖండించారు. "26 మంది భారతీయ మహిళల సిందూరాన్ని పాక్ ఉగ్రవాదులు చెరిపేశారు. అందుకే భారత ప్రధాని మోదీ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టారు. చెరిగిపోయిన భారతీయ మహిళల సిందూరపు రంగును హంతకులు, ఉగ్రవాదులు, కుట్రదారుల రక్తపు రంగుతో సమం చేసేందుకే ఆ ఆపరేషన్ను నిర్వహించారు" అని పనామా సిటీలో శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఉదిత్ రాజ్ తప్పుపట్టారు.

**చంచాగిరిలో బీజేపీ నాయకులను మించిపోయారు: ఉదిత్ రాజ్**

శశి థరూర్ బీజేపీకి సూపర్ స్పోక్స్పర్సన్గా మారిపోయారని కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ధ్వజమెత్తారు. మోదీజీకి చంచాగిరి చేసే విషయంలో బీజేపీ నాయకులను శశి థరూర్ మించిపోయారని విమర్శించారు. "మిలిటరీ ఆపరేషన్లు, సర్జికల్ స్ట్రైక్లు చేసినప్పుడు గత కేంద్ర ప్రభుత్వాలు ఏం చేసేవో థరూర్కు తెలుసా? ఇప్పటి మోదీ ప్రభుత్వమైతే ఆర్మీ ఏం చేసినా తానే క్రెడిట్ తీసుకుంటోంది. దానిపై పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటోంది. బీజేపీ చేస్తున్న ఈ ప్రచార విన్యాసాలకు శశి థరూర్ ప్రతినిధిగా మారిపోయారు" అని ఓ ప్రముఖ వార్తా సంస్థకు కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ తెలిపారు. ఉదిత్ రాజ్ ఒక మాజీ ఎంపీ. ఆయన గతంలో బీజేపీలోనే ఉండేవారు.

**ఉగ్రవాదులకు శిక్షలు పడేలా చేయాలి: ఉదిత్ రాజ్**

కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ఇంకా ఏం చెప్పారంటే, "మన దేశం దాదాపు గత నాలుగు దశాబ్దాలుగా ఉగ్రదాడులను ఎదుర్కొంటోంది. వాటి వల్ల మనం ఎంతో బాధపడ్డాం. ఎన్నో నష్టాలకు గురయ్యాం. వీటి గురించి అన్ని దేశాలకు చెప్పుకుంటే పెద్దగా ప్రయోజనమేం ఉండదు. భారత్లో ఉగ్రదాడులు చేయించేందుకు కుట్రపన్నుతున్న వాళ్లపై ప్రత్యక్ష ఒత్తిడిని పెంచాలి. ఇప్పటి వరకు జరిగిన ఉగ్రదాడుల్లో భాగస్తులైన తీవ్రవాదులను గుర్తించి శిక్షపడేలా చేయాలి" అని కామెంట్స్ చేశారు. "2008 ముంబై ఉగ్రదాడులకు సంబంధించిన ఆధారాలన్నీ మన దగ్గర ఉన్నాయి. అయితే మనం అజ్మల్ కసబ్ ఒక్కడినే ప్రాణాలతో పట్టుకోగలిగాం. అతడిని పట్టుకునే క్రమంలో ఒక ధైర్యవంతుడైన పోలీసు అధికారి ప్రాణాలను కోల్పోయారు. కసబ్ ఊరు నుంచి ఇంటి అడ్రస్ దాకా అన్నీ మనం గుర్తించాం. అయినా పాకిస్థాన్ స్పందించలేదు. పాక్ నేటికీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూనే ఉంది" ఉదిత్ రాజ్ ధ్వజమెత్తారు.

**అంతకుముందు ఎన్నడూ అలాంటి దాడి చేయలేదు: శశిథరూర్**

"భారత్లో ఉగ్రదాడికి పాల్పడితే వెంటనే తగిన మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని పాకిస్థాన్ ఉగ్రవాదులు గ్రహించారు. ఇటీవలి సంవత్సరాలలో భారత్ ఆ విధంగా ఎప్పటికప్పుడు ప్రతిస్పందిస్తోంది. ఉగ్రవాదులకు ధీటుగా జవాబిస్తోంది. కశ్మీరులోని ఉరిలో ఉన్న ఆర్మీ బేస్పై దాడి జరిగాక, 2015 సెప్టెంబర్లో భారత్ తొలిసారిగా సరిహద్దు నియంత్రణ రేఖను దాటి ఉగ్రవాద స్థావరంపై దాడి చేసింది. అంతకు ముందు ఎన్నడూ అలాంటి దాడి చేయలేదు" అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. "కార్గిల్ యుద్ధం టైంలోనూ మేం సరిహద్దు నియంత్రణ రేఖను దాటలేదు. కానీ ఉరి సర్జికల్ స్ట్రైక్ సమయంలో దాన్ని దాటాం. 2019 జనవరిలో పుల్వామాలో ఉగ్రదాడి జరిగింది. దానికి ప్రతిస్పందనగా మేం సరిహద్దు నియంత్రణ రేఖతో పాటు అంతర్జాతీయ సరిహద్దును కూడా దాటి వెళ్లి దాడి చేశాం. బాలాకోట్లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం. ఈసారి మేం ఏకంగా పాకిస్థాన్లోని పంజాబ్లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం" అని థరూర్ వివరించారు.

# అయోడిన్ లోపంపై ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా కార్యక్రమం




: ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డవలప్మెంట్ సహకారంతో ఐటిసి లిమిటెడ్ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంను విజయవంతంగా ముగించింది. ఈ సందర్భంగా ఐటీసీ లిమిటెడ్ న్యూట్రిషన్ సైన్సెస్ లీడ్ డాక్టర్. అగాథ బెట్సీ,

ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ దవలప్ మెంట్ డైరెక్టర్ డాక్టర్. శంతను శర్మ మాట్లాడుతూ అక్టోబర్ 2024లో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధుల (ఐడీడీ)పై చైతన్యం కలిగించే లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాల్లోని 30 జిల్లాల్లో ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతులను గురించి ప్రచారం చేస్తోందన్నారు.కేవలం ఏడు నెలల స్వల్ప కాలంలో, కార్యక్రమం తన ప్రారంభపు లక్ష్యాన్ని అధిగమించిందని, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, యుక్త వయస్సు బాలికలు మరియు బాలురు సహా 7.5 లక్షల ప్రజల పై వినూత్నమైన మరియు పెద్ద ఎత్తున ప్రభావవంతమైన పద్ధతుల ద్వారా సానుకూలంగా ప్రభావం చూపించిందన్నారు. అయోడిన్ లోపం వలన కలిగే వ్యాధులు, అయోడిన్ ప్రయోజనాలు, ఇతర కీలకమైన సూక్ష్మ పోషకాలు, సమగ్రమైన పౌష్టికాహారం మరియు ఆరోగ్యకరమైన ఆహారపు పద్ధతుల గురించి విస్తృతంగా చైతన్యం కలిగించడానికి ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం రూపొందించబడిందన్నారు. దీనిని అమలు చేయడంలో భాగంగా శాశ్వతంగా ప్రవర్తనలో మార్పు కలగడం మరియు ఆరోగ్య ఫలితాల గురించి సమాజాలు బాధ్యతవహించడం నిర్ధారించడానికి ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన కలిగించడం, సాంస్కృతికపరమైన జోక్యాలు, సాంకేతిక ఆవిష్కరణ మరియు సామర్థ్య రూపకల్పనల మిశ్రమంతో దృఢంగా, పలు రకాల విధానాలతో రూపొందించబడిందన్నారు. పాఠశాలల్లో 48 స్మార్ట్ బోర్డ్స్ ఏర్పాటు చేయడంతో పాటు 42 వాల్ పెయింటింగ్స్, విద్యార్థులతో కూడిన 67 పాఠశాల అవగాహన సమావేశాలు నిర్వహించబడ్డాయని, పోషకాహారం పై డిజిటల్ అభ్యాసనలు ప్రారంభించబడ్డాయన్నారు. 33 సమావేశాల్లో 5,462 మంది ఫ్రంట్ లైన్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వబడింది అన్నారు. అయోడిన్ మరియు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం గురించి ముందస్తుగా రికార్డ్ చేసిన ఆడియో సందేశాలు 48,000 మందిలో వ్యాప్తి చేయబడగా, షార్ట్ టెక్స్ట్ మెసేజ్లు 39,000 మందికి పైగా ప్రజలకు పంపించబడ్డాయని చెప్పారు.

# పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్!




జమ్ము : పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో మే 29న మాక్డ్రిల్ నిర్వహించేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. గుజరాత్, పంజాబ్, రాజస్థాన్, జమ్మూ కశ్మీర్లోని ఆయా జిల్లాల్లో అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన తీరుపై స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సరిహద్దు రాష్ట్రాలకు కేంద్రం సూచించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పౌర సన్నద్ధతపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మే 7న దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. అదేరోజు 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన భారత సైన్యం.. పాకిస్థాన్, పీవోకేలపై దాడులు చేసింది. అక్కడి ఉగ్రవాద, సైనిక స్థావరాలను ధ్వంసం చేసింది.

# రాజ్యసభకు కమల్ హాసన్..

## డీఎంకే అధికారిక ప్రకటన



తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రముఖ సినీ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత కమల్ హాసన్ను రాజ్యసభకు పంపేందుకు అధికార డీఎంకే పార్టీ నిర్ణయించింది. ఈ విషయాన్ని డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధికారికంగా ప్రకటించారు. 2024 లోక్సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కమల్ హాసన్ పొత్తు పెట్టుకున్నారు. ఈ ఒప్పందంలో భాగంగా, రాజ్యసభలో ఒక సీటును ఎంఎన్ఎం పార్టీకి కేటాయించేందుకు డీఎంకే అంగీకరించింది. ఈ నేపథ్యంలో కమల్ హాసన్ను రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించారు.

**సపోర్ట్ చేసినందుకు..** కమల్ హాసన్ 2018లో మక్కల్ నీది మయ్యం పార్టీని స్థాపించారు. 2019 లోక్సభ ఎన్నికల్లో కోయంబత్తూరు నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. అయినప్పటికీ, ఆయన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు. 2024 లోక్సభ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని ఇండియా కూటమికి సపోర్ట్ చేశారు. కోయంబత్తూరు నుంచి పోటీ చేయాలని ఆలోచించినప్పటికీ, బీజేపీ అభ్యర్థి అన్నామలై పోటీ వల్ల ఆ నిర్ణయం నుంచి వెనక్కి తగ్గారు. బదులుగా, డీఎంకే తరపున రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేశారు. ఈ సహకారానికి గుర్తింపుగా, డీఎంకే నేత స్టాలిన్ కమల్కు రాజ్యసభ సీటు హామీ ఇచ్చారు.

**ఎన్నిక ఖాయమేనా..** తమిళనాడులో జులై 2025లో ఆరు రాజ్యసభ సీట్లు ఖాళీ కానున్నాయి. ఈ సీట్లలో నాలుగు డీఎంకే కూటమికి, రెండు అన్నాడీఎంకే కూటమికి దక్కే అవకాశం ఉంది. డీఎంకే తమ నాలుగు సీట్లలో ఒకదాన్ని కమల్ హాసన్కు కేటాయించింది. ఈ నిర్ణయాన్ని ఎంఎన్ఎం పార్టీ కార్యనిర్వాహక కమిటీ కూడా ఆమోదించింది. రాజ్యసభ ఎన్నికలు జూన్ 19, 2025న జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ జూన్ 2 నుంచి ప్రారంభమవుతుంది. తమిళనాడు అసెంబ్లీలో డీఎంకేకు బలమైన మెజారిటీ ఉండటంతో, కమల్ హాసన్ ఎన్నిక ఖాయంగా కనిపిస్తోంది.

**కమల్ వ్యాఖ్యలపై విమర్శలు..** డీఎంకే మంత్రి పీకే శేఖర్ బాబు ఫిబ్రవరి 2025లో కమల్ హాసన్ను కలిసి ఈ అంశంపై చర్చించారు. ఈ సమావేశం తర్వాత రాజ్యసభ నామినేషన్పై ఊహాగానాలు మొదలయ్యాయి. ఎంఎన్ఎం ఉపాధ్యక్షుడు తంగవేల్ ఏప్రిల్ 2025లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో మాట్లాడుతూ, కమల్ జులైలో రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరిస్తారని ధృవీకరించారు. మరోవైపు కమల్ హాసన్ ప్రస్తుతం మణిరత్నం దర్శకత్వంలో 'థగ్ లైఫ్' సినిమా ప్రమోషన్లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో శివరాజ్ కుమార్, త్రిష, శింబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా జూన్లో విడుదల కానుంది. అయితే, ఈ సినిమా ప్రమోషన్ సందర్భంగా కన్నడ భాషపై కమల్ చేసిన వ్యాఖ్యలు కర్ణాటకలో వివాదాస్పదమయ్యాయి. కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందని ఆయన అనడంతో కొంతమంది విమర్శించారు.

# మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం

ఇంఫాల్: మణిపూర్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ప్రభుత్వ ఏర్పాటునకు తాము సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తోక్చోమ్ రాధేశ్యామ్ బుధవారం ప్రకటించారు. ఈ మేరకు తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో కలిసి బుధవారం ఆయన ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిశారు. గవర్నర్తో భేటీ అనంతరం రాధేశ్యామ్ మీడియాతో మాట్లాడారు. మొత్తం 44 మంది ఎమ్మెల్యేలు ప్రజాభీష్టం మేరకు మణిపూర్లో ప్రభుత్వ ఏర్పాటునకు సిద్ధంగా ఉన్నారు. ఈ విషయాన్ని గవర్నర్కు తెలియజేసేందుకు 10 మంది ఇక్కడికి వచ్చాం. అయితే ఈ విషయంలో తుది నిర్ణయం అధిష్టానం చేతుల్లోనే ఉంది" అని స్పష్టం చేశారు. సీఎం అభ్యర్థిపై ఏకాభిప్రాయం కుదిరిందా? అనే ప్రశ్నకు రాధేశ్యామ్ సమాధానం దాటవేశారు.దీనిపై ఇండిపెండెంట్ ఎమ్మెల్యే సపమ్ నిషికాంత సింగ్ మీడియాతో మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడాలని మెజారిటీ ప్రజలు కోరుతున్నారని, ఆ కారణంగానే తాము గవర్నర్ను కలిసామని చెప్పారు. గవర్నర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. త్వరలోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని తాము ఆశిస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన పేపరును గవర్నర్కు అందజేశామని, మణిపూర్లోని ఎన్డీయే ఎమ్మెల్యేలంతా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని వివరించారు. ప్రజా మద్దతును కూడా తాము కోరుతున్నామన్నారు. 22 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారని, 10 మంది ఎమ్మెల్యేలు గవర్నర్ను కలిసారని తెలిపారు.

గవర్నర్తో చర్చించాం: బీరేన్ సింగ్

రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితిపై గవర్నర్ను కలిసి చర్చించినట్టు మాజీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ మంగళవారంనాడు తెలిపారు. గ్వల్తాబి ఘటనపై ప్రజలు ఆందోళన బాట పట్టడంతో నిరసనకారులను ఆహ్వానించి చర్చలు జరపాలని కోరినట్టు చెప్పారు. ఇంఫాల్ వ్యాలీలో గత వారం రోజులుగా గ్వల్తాబి ఘటనపై ప్రజలు నిరసనలు సాగిస్తున్నారు. ఈనెల 20న ఉఖ్రుల్ జిల్లాలోని శిరుయ్ లిల్లీ ఉత్సవ విశేషాలను కవర్ చేసేందుకు జర్నలిస్టులతో వెళ్తున్న ప్రభుత్వ బస్సును భద్రతా సిబ్బంది ఆపారు. బస్సు విండ్షీల్డ్పై రాసి ఉన్న మణిపూర్ అనే రాష్ట్రం పేరు కనిపించకుండా తెల్లకాగితంతో కప్పాలని బస్సులోని సిబ్బందిని బలవంతం చేశారు. ఈ ఘటనపై తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. మణిపూర్ గుర్తింపును అవమానించిన గవర్నర్ క్షమాపణ చెప్పాలని నిరసనకారులు ఆందోళనలకు దిగారు. కాగా, మణిపూర్ ప్రస్తుత శాసనసభ పదవీకాలం 2027 వరకూ ఉంది.



# ప్రాజక్టుల పురోగతిపై ప్రధాన మంత్రి వీడియో కాన్ఫరెన్సు



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి**

దేశంలోని పలు ప్రాజక్టుల పురోగతిని సమీక్షిస్తూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో బుధవార ం డిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ అంశాలు, ఆయూష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కార్యక్రమం, నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల ప్రగతి, రాజస్థాన్ అటామిక్ పవర్ ప్రాజక్టు పురోగతి, ఒడిస్సా ఇంటిగ్రేటెడ్ ఆనందపూర్ బ్యారేజ్ ప్రాజెక్టు పురోగతి మరియు సెమీకండక్టర్ ఎకో సిస్టమ్ ఇన్ ఇండియా అంశంపై ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఈ వీడియో కాన్ఫరెన్సులో సమీక్షింస్తున్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీతో పాటు ఆయా శాఖలు, ప్రాజెక్టులకు చెందిన ఉన్నతాధికారులు డిల్లీ నుండి పాల్గొనగా, రాష్ట్ర నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సి.ఎస్. ఎం.టి.కృష్ణబాబు, రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఐ.టి.ఇ. అండ్ సి శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నా

# భారత నౌకాదళం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ

## ప్రధాన కార్యదర్శితో సమావేశమైన నావికాదళం చీఫ్

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి**

వచ్చే ఏడాది ఫిబ్రవరి మూడవ వారంలో విశాఖపట్నంలో భారత నౌకాదళం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ జరగనుంది. ఫ్లీట్ రివ్యూ అనేది వివిధ దేశాల నౌకాదళాలతో సంబంధాలను మెరుగు పర్చుకునేందుకు నిర్వహించే అంతర్జాతీయ సముద్ర వ్యాయామ ప్రక్రియగా పేర్కొన వచ్చును. ఈ మేరకు బుధవారం విశాఖపట్నం తూర్పు నావికా దళం చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశమై త్వరలో జరిగే అంతర్జాతీ ఫ్లీట్ రివ్యూ మరియు మిలాన్(%వీ×ూాచీ% 2026)నిర్వహణపై సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ కె విజయానంద్ మాట్లాడుతూ త్వరలో జరిగే ఫ్లీట్ రివ్యూకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలను పూర్తి స్థాయిలో అందించి ఈవెంట్ విజయవంతం చేసేందుకు అన్నివిధాలా తోడ్పాటును అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈఫ్లీట్ రివ్యూ నిర్వహణతో అంతర్జాతీయంగా భారత దేశానికే కాకుండా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకంగా విశాఖపట్నానికి మంచి గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. అదే విధంగా పర్యాటక పరంగా కూడా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందన్నారు. ఈఫ్లీట్ రివ్యూకు భారత రాష్ట్రపతి,ప్రధానమంత్రి సహా వివిధ దేశాల నావికాదళ అధికారులు,ఇతర ప్రముఖులు హాజరు కానున్నందున అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందని సిఎస్ చెప్పారు. ఫ్లీట్ రివ్యూ నేపధ్యంలో విశాఖపట్నం నగరాన్ని అన్ని విధాలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యంగా రహదారులను మెరుగు పర్చడం,సుందరీకరణ, విద్యుత్ దీపాలు ఏర్పాటు వంటి అంశాల్లో చర్యలు తీసుకోవాలని విశాఖ కలక్టర్,వీఎంఆర్డిఏ,విశాఖ పోర్టు ట్రస్ట్,నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, తూర్పు నావికాదళం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్రగతిలో ఉన్న వివిధ సివిల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సుందరీకరణ ఇతర మౌలిక సదుపాయాలు మెరుగు పర్చేందకు ఆకాశమే హద్దుగా తగిన చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్ కు సిఎస్ విజయానంద్ సూచించారు.

ఈసమావేశంలో తూర్పు నావికాదళం వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరి 14 నుండి 24 వరకూ విశాఖపట్నంలో భారత నావికాదళం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ మరియు మిలాన్ 2026 ఈవెంట్లు జరగనున్నాయని తెలిపారు. ఈఫ్లీట్ రివ్యూకు భారత రాష్ట్రపతి,ప్రధాన మంత్రి సహా ఇతర ప్రముఖులు హాజరుకానున్నారని చెప్పారు. ఈఫ్లీట్ రివ్యూకు 145 దేశాలను ఆహ్వానించామని ఆయా దేశాలకు చెందిన నావల్ చీఫ్ లు ఇతర ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొంటారని



తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందించాలని సిఎస్ కు విజ్ఞప్తి చేశారు.

ఈసమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కమోడోర్ అబి మాథ్యూ,ఎపి నావల్ ఆఫీసర్ ఇన్చార్జి కమోడోర్ రజనీష్ శర్మ, సివిల్ మిలటరీ లైజన్ అధికారి వైకె కృష్ణారావు పాల్గొన్నారు. అలాగే విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్, విఎంఆర్డిఏ,పోర్టు ట్రస్టు తదితర అధికారులు వర్చువల్ గా పాల్గొన్నారు.

# పోలీసు విచారణకు సజ్జల భార్గవ్



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి**

వైసీపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డి అనుకున్న సమయానికంటే ముందుగానే పోలీసుల విచారణకు హాజరయ్యారు. బుధవారం మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో సజ్జల విచారణకు వచ్చారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన కేసులో భార్గవ్ రెడ్డిని పోలీసులు ప్రశ్నించనున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌తో పాటు జనసేన, టీడీపీ ముఖ్య నేతలపై కూడా సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారనే ఫిర్యాదు మేరకు సజ్జల భార్గవ్ రెడ్డిపై ఇప్పటికే మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసు నమోదు మేరకు సజ్జలకు మంగళగిరి రూరల్ పోలీసులు 41 ఏ నోటీసులు ఇచ్చారు. అయితే విచారణకు రాకుండా సుప్రీం కోర్టును ఆశ్రయించారు సజ్జల. ముందస్తు బెయిల్ ఇవ్వాల్సిందిగా సుప్రీంలో పిటిషన్ వేశారు. అయితే సజ్జల వేసిన పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. దీంతో పోలీసులు మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు రావాల్సిందిగా మంగళగిరి రూరల్ పోలీసులు సజ్జల భార్గవ్‌కు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న సజ్జల ముందుగానే మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. మంగళగిరి డీఎస్పీ ఆధ్వర్యంలో విచారణ జరగాల్సి ఉంది.

# మహానాడు ఒక పెద్ద డ్రామా

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రధాన ప్రతినిధి**

కడపలో మహానాడు నిర్వహణ హీరోయిజం కాదు, అలాగే జగన్‌ను తిట్టడం హీరోయిజం కాదు, హీరోయిజం అంటే హామీలు అమలు చేయడమని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. ఇచ్చిన ఏ హామీని చంద్రబాబు ఏమీ నెరవేర్చలేదని జగన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో కలియుగ రాజకీయాలు కొనసాగుతున్నాయని, ఇది చంద్రబాబు దౌర్భాగ్య పాలనకు నిదర్శనమన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ముఖ్యమని, కానీ అవేవీ లేకుండా చంద్రబాబు రాజకీయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. కోవిడ్ కష్టకాలంలోనూ ప్రజలకు మేలు చేశామని, ఆదాయాలు తగ్గినా ప్రజలు ముఖ్యమనుకున్నామని చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశామని, అందుకే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశామని చెప్పారు. తూర్పు గోదావరి జిల్లా లోని మున్సిపల్ ప్రతినిధులతో బుధవారం జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు.

**వ్యవస్థలన్నీ నిర్వీర్యం:** మరోవైపు వ్యవస్థలన్నీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయయని, ప్రభుత్వ స్కూళ్లలో చదువులు అటకెక్కాయన్నారు. ఇంగ్లిషు మీడియం పడకేసింది. మూడో తరగతి నుంచి పిల్లలకు టోఫెల్ చెప్పిస్తూ.. దాన్ని ఒక పీరియడ్‌గా ఏర్పాటు చేస్తే వీళ్లు వస్తూనే దాన్ని ఎత్తేశారు. సీబీఎస్ఈ, నాడు%–%నేడు, పిల్లలకు ట్యాబులు అన్నీ ఆగిపోయాయి. అమ్మ ఒడికి పంగనామాలు పెట్టారు. మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన లేదు. ఏడాది కావస్తోంది. పిల్లలకు కట్టాల్సిన ఫీజులు సున్నా. మన హయాంలో ప్రతి మూడు నెలలకూ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చే వాళ్లం. ఇవాళ ఫీజులు గురించి పట్టించుకునే నాధుడు లేడు. పిల్లలను చదవించలేక తల్లిదండ్రులు చదువులు మానిపించేస్తున్న పరిస్థితి నెలకొంది. ఆరోగ్య శ్రీని కూడా పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపణ చేశారు. మన హయాంలో 1000 ప్రొసీజర్లను 3000కు తీసుకుని పోయి రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించి, గ్రామంలో విలేజ్ క్లినిక్ ఏర్పాటు చేసి, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. మరోవైపు రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఆర్బీకేలు, ఇ%–%క్రాపింగ్, ఉచిత పంటల బీమా గాలికి వదిలేశారన్నారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. చంద్రబాబు అన్యాయాలు చేస్తున్నాడు. దీనికి వడ్డీతో సహా చెల్లిస్తాం. అప్పుడే మరోసారి ఇలాంటి తప్పులు చేయడానికి భయపడతారని, రాష్ట్రం కూడా బాగు పడుతుందని సమావేశంలో వైయస్ జగన్ వివరించారు.

### యోగాంధ్ర-2025 క్యాంపెయిన్

# కార్యాచరణ ప్రణాళిక మార్గదర్శకాలు విడుదల



అమరావతి: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విస్తృత ప్రచారం చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. యోగాంధ్ర–2025 క్యాంపెయిన్ కార్యాచరణ ప్రణాళిక మార్గదర్శకాలను బుధవారం విడుదల చేసింది. 'యోగా ఫర్ వన్ ఎర్త్– వన్ హెల్త్' నినాదంతో ఈ ఏడాది సీఎం చంద్రబాబు అధ్యక్షతన విశాఖలో యోగా దినోత్సవం నిర్వహించనున్న విషయం తెలిసిందే. విశాఖలో యోగా దినోత్సవాన్ని గ్లోబల్ ఈవెంట్గా నిర్వహించేలా మార్గదర్శకాలు జారీ అయ్యాయి.

2 కోట్ల మంది మాస్ యోగా సెషన్కు హాజరయ్యేలా చూడాలని నిర్ణయం – గ్రామాలు, మండలాలు, జిల్లా కేంద్రాల్లో మాస్ యోగా సెషన్స్ నిర్వహణకు నిర్ణయం౦– జూన్ 21 వరకు యోగా సెషన్స్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం – ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు యోగా నిర్వహించేందుకు ప్రణాళికలు – మే 21 నుంచి జూన్ 21 వరకు రాష్ట్ర ప్రభుత్వం యోగా మాసోత్సవం నిర్వహిస్తోంది – 20లక్షల మంది యోగా సర్టిఫైడ్ ప్రాక్టీషనర్లను తయారు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ – విశాఖలో నిర్వహించే యోగా దినోత్సవానికి 5లక్షల మంది హాజరయ్యేలా ప్రణాళికలు – 100 పర్యాటక, ఐకానిక్ డెస్టినేషన్లలో థీమ్ బేస్డ్ యోగా ప్రదర్శనకు కార్యాచరణ – మహిళా యోగా, సెలెబ్రిటీ యోగా డే తరహాలో కార్యక్రమాల నిర్వహణకు నిర్ణయం – విద్యాసంస్థల్లోనూ రోజూ గంటపాటు యోగా నిర్వహించేలా ప్రణాళికలు

# రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి

## విద్యార్థులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచన - వి కష్టపడి చదువుకుని భవిష్యత్తులో మరింతగా రాణించాలి - ప్రతిభ కనబరిచిన 10 వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు అవార్డుల బహూకరణ



హైదరాబాద్ ...జీవితంలో తొలి మెట్టు ఎక్కబోతున్న విద్యార్థినీ విద్యార్థులంతా కష్టపడి చదువుకుని భవిష్యత్తులో మరింతగా రాణించి రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. చదువుకోవడం ద్వారా కుటుంబానికే కాకుండా, సొంత ఊరికి, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తేవొచ్చని ఉద్బోధించారు.

బాబూ జగ్జీవన్‌రామ్ భవన్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ ఆధ్వర్యంలోని ఎస్సీ గురుకులాల నుంచి ఐఐటీ, ఎన్ఐటీల్లాంటి ప్రఖ్యాత సంస్థల ప్రవేశాలతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 10 వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు అవార్డుల బహూకరణ, ఉత్తమ ఫలితాలు సాధించిన గురుకులాలకు ప్రోత్సాహకాలు అందించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి ముందుగా ప్రాంగణంలో విద్యార్థుల చిత్రకళా గ్యాలరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "అసమానతలు తొలగించి సమసమాజం నిర్మించాలన్న ఆనాటి పోరాటయోధుల స్ఫూర్తితో ప్రభుత్వం పనిచేస్తోంది. గురుకులాల్లో చదువుకుంటున్న మా పిల్లలు రేపటి రోజున ఉన్నత శిఖరాలను అధిరోహించి తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని కాంక్షిస్తున్నా.

తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప రెడ్డి పేరును తెలుగు యూనివర్సిటీకి, మహిళా విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును, ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ఇలా ఎందరో త్యాగమూర్తుల స్ఫూర్తితోనే సమసమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం పనిచేస్తోంది. జవహర్ లాల్ నెహ్రూ , డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నాం. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారు. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువు చాలా ముఖ్యం. చదువులో మరో మెట్టు ఎక్కబోతున్న విద్యార్థుల ముందు రకరకాల రంగుల ప్రపంచం ఆకర్షణీయంగా ఉంటుంది.

ఊహాగానాల్లో తిరగకుండా జీవితంలో 25 సంవత్సరాలు వచ్చే వరకు కష్టపడి చదువుకుంటే ఈ సమాజంలో గౌరవంగా బతకడానికి, భవిష్యత్తులో రాణించడానికి వీలవుతుంది. దారితప్పితే తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి వస్తుంది. చదువుకుంటే గ్రామం నుంచి రాష్ట్రం వరకు గర్వంగా బతికేలా చేస్తుంది. వందేళ్ల చరిత్రలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తొలిసారి దళితుడిని నియమించాం. ఆ కోవలోనే సార్వత్రిక విశ్వవిద్యాలయానికి, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీకి, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్గా, విద్యా కమిషన్ చైర్మన్గా, రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్గా, రాష్ట్ర శాసనసభ స్పీకర్గా గతంలో ఎప్పుడూ లేని విధంగా దళిత బిడ్డలు ఈ పదవులు చేపట్టారంటే వారికి కేవలం కులంతోనే అవకాశాలు రాలేదు. వారు ఉన్నత స్థాయిలో చదువుకుంటే వచ్చాయి.

దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు ఆత్మన్యూనతా భావాన్ని వీడాలి. ఆ లక్ష్యంతోనే రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడున్న గురుకుల పిల్లల్లో ప్రతిభ ఉంది. ఆత్మవిశ్వాసం ఉంది. భవిష్యత్తులో కచ్చితంగా రాణించ గలుగుతారన్న నమ్మకం నాకుంది. కుటుంబానికే కాకుండా గ్రామానికి, దేశానికి పేరుప్రతిష్టలు తీసుకొస్తారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉన్నదని సంపూర్ణంగా విశ్వసించే వాడిని. కష్టపడి చదివితే రాణిస్తారు. మీరు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటున్నా. మీకెప్పుడూ తోడుగా ఉంటా. భవిష్యత్తులో రాణించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా..." అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ , సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , షబ్బీర్ అలీ , పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

# లాభసాటి వ్యాపార గ్రౌండింగ్‌కు పటిష్ట కార్యాచరణ

## లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ - జూన్ 2 న యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ

## రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ - సమీక్షించిన డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,లి గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.

మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు



యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో విజయవంతం కావాలని అన్నారు.

రాజీవ్ యువ వికాస పథకంపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం జిల్లాలో నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేలా దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల జాబితా అర్హతలు ఆధారంగా నివేదికల సిద్ధం చేయాలన్నారుజిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ నగేష్ జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు ఎస్సీ కార్పొరేషన్ తదితరులు పాల్గొన్నారు

# బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం..



విశాఖపట్నం: బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడిందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలో పూర్తిగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. ఇది ఉత్తర దిశగా కదులుతూ రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో ఉత్తర కోస్తాలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈ నెల 26న మహబూబ్‌నగర్‌లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ఇవి ఆదిలాబాద్ వరకు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, డివిజన్ నెం. -19, ఎస్ఎల్‌పి జోన్, GHMC, యూసఫ్‌గూడ, హైదరాబాద్

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.05/EE/Div.No.19/SLPZ/GHMC/2025-26, తేది: 28-05-2025

పని పేరు: సివిల్ పనుల సంఖ్య (03). **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 27.85 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 29-05-2025 మ॥ 1.00 గం॥ల నుండి **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 03-06-2025 మ॥ 1.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, GHMC, శ్రీ యు. రాజ్ కుమార్, సెల్: 9963550654. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-19, (SLPZ), GHMC

DIPR.RO.No.2697-PP/CL/Advt/1/2025-26 , Dt: 28-05-2025

**తెలంగాణ ప్రభుత్వం**

సూపరింటెండెంట్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ హాస్పిటల్స్ వారి కార్యాలయం, ములుగు జిల్లా

**టెండరు ప్రకటన**

Rc.No. C/211/2025 తేది: 28-05-2025

2025-2027 ఆర్థిక సంవత్సరానికి గాను ములుగు జిల్లా (CHC ఏటూరునాగారం మరియు CHC వెంకటాపురం) లోని TVVP సంస్థలలోని ఇన్-పేషెంట్లు మరియు డ్యూటీ డాక్టర్లకు డైట్ సరఫరా చేయడానికి టెండర్లు పిలవబడ్డాయి. టెండర్ ఫారం ధర రూ. 2000/-, టెండర్ ఫారంల అమ్మకం 29.05.2025 నుండి 02.06.2025 వరకు సాయంత్రం 4.00 గంటల వరకు మరియు సీల్డ్ టెండర్ల స్వీకరణకు చివరి తేదీ 03.06.2025న మధ్యాహ్నం 2.00 గంటలకు (స్థానిక మహిళా సమైక్య/జిల్లా మహిళా సమైక్యకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది) 1. టెండర్ ఫారం ధర రూ. 2,000/-2. E.M.D ప్రతి CHCR. 50,000/- : (దరఖాస్తు ఫారం మరియు E.M.D ని D.D / బ్యాంకర్స్ చెక్కు ద్వారా "సూపరింటెండెంట్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ హాస్పిటల్స్ ములుగు" పేరుతో చెల్లించాలి) 3. కాషన్ డిపాజిట్ ప్రతి CHC రూ. 50,000/-4. 29-05-2025 నుండి 02-06-2025 వరకు టెండర్ ఫారమ్‌ల అమ్మకం అన్ని పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు 5. సీల్డ్ టెండర్‌ల స్వీకరణ తేదీ 03-06-2025న మధ్యాహ్నం 2.00 గంటలకు. 6. సీల్డ్ టెండర్‌లను -06-2025న తెరవడం

సం/- సూపరింటెండెంట్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ హాస్పిటల్స్, ములుగు జిల్లా

DIPR.RO.No.2728-DP/CL/Advt/1/2025-26 , Dt: 28-05-2025

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

సంక్షిప్త 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.8/EE/Divn.15/Sec'bad Zone/GHMC/2025-26, తేది: 27-05-2025

**క్రమ సంఖ్య 1 నుండి 2. పని పేరు:** 1) GHMC-SBZ- రాబోయే బక్రీద్ పండుగ-2024 కోసం సికింద్రాబాద్ జోన్, GHMC లోని వివిధ సర్కిళ్లలో 120 మైక్రాన్ల మందం కలిగిన 35"(w)x45"(L) సైజు గల నల్ల రంగు LLDPE (లీనియర్ లో డెన్సిటీ) పాలిథిన్ చెత్త సంచుల సరఫరా మరియు డెలివరీ. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 13.04 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 28-05-2025 మ॥ 2.00 గం॥లకు. **డౌన్‌లోడ్ ముగింపు తేది మరియు సమయం:** 31-05-2025 మ॥ 2.00 గం॥లకు. **బిడ్ తెరచు తేది మరియు సమయం:** 31-05-2025 మ॥ 2.15 గం॥లకు. 2) GHMC-SBZ- సికింద్రాబాద్ జోన్, GHMC కోసం ఒక సంవత్సరం పాటు అంటే 01.05.2025 నుండి 30.04.2026 వరకు వార్షిక నిర్వహణ ఒప్పందం ద్వారా 8 తిరస్కరించబడిన కాంపాక్టర్ వాహనాల (RFCలు) మరమ్మతులు మరియు నివారణ నిర్వహణ కోసం సేవలను నియమించడం. **బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం :** 28-05-2025 మ॥ 2.00 గం॥లకు. **డౌన్‌లోడ్ ముగింపు తేది మరియు సమయం:** 31-05-2025 మ॥ 2.00 గం॥లకు. **బిడ్ తెరచు తేది మరియు సమయం:** 31-05-2025 మ॥ 2.15 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్- 15, GHMC, సెల్: 7995007374. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/జోనల్ సిటిఓ, డివిజన్ నెం. 15, GHMC

DIPR.RO.No.2667-PP/CL/Advt/1/2025-26 , Dt: 28-05-2025

# సంబరాల యేటిగట్టు
## 120 రోజుల షూటింగ్ పూర్తి



మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సంబరాల యేటిగట్టుతో తన కెరీర్‌ను న్యూ హైట్స్‌కి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ గ్రిట్టీ, ఎమోషనల్ యాక్షన్ డ్రామా ఎలక్ట్రిఫైయింగ్ గ్లింప్స్‌తో ఇప్పటికే భారీ బజ్‌ను క్రియేట్ చేసింది. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని, బ్లాక్‌బస్టర్ హనుమాన్ భారీ విజయం తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి,చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. కంటెంట్, స్కేల్ రెండింటిలోనూ అత్యున్నత స్థాయిలో దూసుకుపోతున్న సంబరాల యేటిగట్టు ఇప్పుడు ఒక ముఖ్యమైన మైల్ స్టోన్‌ని చేరుకుంది. ఈ చిత్రం 120 షూటింగ్ రోజులను విజయవంతంగా పూర్తి చేసుకుంది, దాదాపు 75% షూట్ పూర్తయింది. ఈ సక్సెస్ ఫుల్ టీం ప్రతిష్టాత్మకంగా ప్రాజెక్ట్‌ని రూపొందిస్తోంది. ప్రస్తుతం, టీం మూడు భారీ సెట్‌లను నిర్మిస్తున్నారు, ఇవి నెక్స్ట్ షూటింగ్ షెడ్యూల్‌కు కీలకమైన బ్యాక్ డ్రాప్స్ గా వుంటాయి. ఈ సెట్స్‌లో కొన్ని ముఖ్యమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు, ఇవి సినిమాలో విజువల్స్ పరంగా అద్భుతంగా, కథనం పరంగా మోస్ట్ ఎక్సయిటింగ్ గా వుండబోతున్నాయి. సంబరాల యేటిగట్టులో సాయి దుర్గ తేజ్ కెరీర్ రీడిఫైన్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో అతని పాత్ర ఇప్పటివరకు అతని కెరీర్‌లో మోస్ట్ పవర్ ఫుల్, ఎమోషన్స్ పరంగా అద్భుతంగా వుండబోతోంది. ఇందులో క్యారెక్టర్ కోసం కంప్లీట్ గా మేకోవర్ అయ్యారు. నెక్స్ట్ షెడ్యూల్ త్వరలో ప్రారంభం కానుండటంతో ఈ పవర్ ఫుల్ గ్రిప్పింగ్ కథ కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ప్రతిష్టాత్మక తారాగణం ఈ చిత్రానికి పని చేస్తుండగా, రాబోయే రోజుల్లో అఫీషియల్ గా నటీనటులని అనౌన్స్ చేయడానికి నిర్మాతలు సిద్ధమవుతున్నారు. ఈ అనౌన్స్ మెంట్ సినిమాపై ఉన్న ఆసక్తిని మరింతగా పెంచనున్నాయి.

# అందరి గుండెల్లో నందమూరి తారకరాముడు



విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు 102వ జయంతి నేడు. తెలుగు ప్రజలంతా ఆయన జయంతిని సందడిగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఫిల్మ్ నగర్ లో శ్రీ కృష్ణుడి రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా ఆయన జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జయంతి వేడుకల్లో పాల్గొన్న సీనియర్ సినీ రచయిత పరుచూరి గోపాల కృష్ణ మాట్లాడుతూ.. 'అన్నకి జన్మదిన శుభాకాంక్షలు. ఆయన ఇప్పటికీ కోట్లమంది హృదయాల్లో సజీవంగా ఉన్నారు. అన్ని దేవతా రూపాల్లోనూ ఆయనే ఉన్నారు. వారు మన దేశం మూవీతో అడుగుపెట్టారు. నాదేశం సినిమాతో పూర్తవుతుందనుకున్నాం. కానీ మేజర్ చంద్రకాంత్ తో ముగించారు. ఆ వయసులోనూ ఎంతో ఉత్సాహంగా షూటింగ్ లో పాల్గొన్నారు. ఎవరైనా సరే రాముడెలా ఉంటాడు.. కృష్ణుడెలా ఉంటాడో ఎవరికీ తెలియదు. కానీ ఎన్టీ రాముడు ఎలా ఉంటాడు అంటే ఆ దేవుళ్ల రూపాలన్నీ ఆయనలో చూపించొచ్చు. మేము దైవంగా ఆరాధించే మహానుభావుడు ఆయన..' అన్నారు. నందమూరి మోహనకృష్ణ మాట్లాడుతూ.. 'నాన్న జయంతి అంటే మాకు పండగ రోజు. ఇది ఒక అవతార పురుషుడు జన్మించిన రోజు. నా దృష్టిలో ఆయన భగవంతుడు. కోట్లమంది మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన ఆయన కృషితో నాస్తి దుర్భిక్షం అనే మాటను నమ్మి ఆచరించారు. అనేక సమాజ సేవా కార్యక్ర మాల్లోనూ చురుకుగా పాల్గొన్నారు. రాజకీయ నాయకుడుగా పేదల పెన్నిధిగా నిలిచారు. అనేక సంక్షేమ పథకాలతో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఈ యేడాది నుంచి ఎన్టీఆర్ జయంతిని అధికారికంగా నిర్వహిం చాలని జివో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను..' అన్నారు.

# నేచురల్ థ్రిల్లర్‌గా 'మార్గన్' అందరినీ ఆకట్టుకుంటుంది

మల్టీ టాలెంటెడ్ విజయ్ ఆంటోని నటించిన కొత్త చిత్రం 'మార్గన్'. లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్‌పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. మర్డర్ మిస్టరీ–క్రైమ్ థ్రిల్లర్ గా రాబోతున్న ఈ మూవీని జూన్ 27న విడుదల చేస్తున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ ఆంటోని మేనల్లుడు అజయ్




ధీషన్‌ను విలన్‌గా పరిచయం చేస్తుండటం విశేషం. విజయ్ ఆంటోని మాట్లాడుతూ .. 'నాకు లియో జాన్ పాల్ ఐదేళ్లుగా తెలుసు. లీడింగ్ డైరెక్టర్లంతా కూడా లియోని ఎడిటర్‌గా పెట్టుకుంటారు. అతను చాలా గొప్ప ఎడిటర్. 'మార్గన్' కథను నాకు చెప్పినప్పుడు అతని స్టైల్ నాకు నచ్చింది. 'మార్గన్' ట్రైలర్ అందరికీ నచ్చింది. నా సిస్టర్ జయ కొడుకు అజయ్‌ని ఈ చిత్రంతో లాంచ్ చేస్తున్నాను. ఇంతకు ముందు 'బిచ్చగాడు 2' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాడు. అజయ్ డెడికేషన్ చూసి ఈ చిత్రంలో ఛాన్స్ ఇచ్చాను. రామ్ సర్ నాకు చాలా ఏళ్ల నుంచి మంచి స్నేహితుడు. నా మొదటి సినిమా 'నకిలీ'ని తెలుగులో రిలీజ్ చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మేం ఇద్దరం మంచి స్నేహితులుగా ఉన్నాం. ఆయన నాకు ఎప్పుడూ అండగానే ఉంటూ వచ్చారు. ఇప్పుడు 'మార్గన్'ను రిలీజ్ చేస్తున్నారు. త్వరలోనే 'భద్రకాళి' కూడా రానుంది. నా మూవీ తెలుగులో రిలీజ్ అవుతోందంటే మొత్తం బాధ్యతను భాష్య శ్రీ చూసుకుంటారు. మా కాంబోలో ఇది 12వ చిత్రం. దీప్శిఖ రోల్ అందరినీ ఆకట్టుకుంటుంది. బ్రిగిడా గొప్ప నటి. 'మార్గన్' చాలా గొప్పగా వచ్చింది. ఇదొక సూపర్ నేచురల్ థ్రిల్లర్. సీట్ ఎడ్జ్ ఇంటెన్స్ థ్రిల్లర్‌గా ఉంటుంది. జూన్ 27న రాబోతోన్న 'మార్గన్' మూవీని అందరూ చూడండి' అని అన్నారు.

# 'హరి హర వీరమల్లు' 'తార తార' గీతావిష్కరణ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక యోధుడిగా కనువిందు చేయనున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నిధి అగర్వాల్



కథానాయికగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు'లో బాబీ డియోల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, మూడు గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి మరో గీతం 'తార తార' విడుదలైంది. ఈ పాట ఆవిష్కరణ కార్యక్రమాన్ని చిత్ర బృందం చెన్నైలో ఘనంగా నిర్వహించింది. 'తార తార' గీతం మనసుని హత్తుకునేలా శ్రావ్యంగా ఉంది. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ పై చిత్రీకరించిన ఈ గీతం వెండితెరపై ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచనుంది. ఇద్దరి జోడి చూడటానికి ఎంతో అందంగా ఉంది. లిరికల్ వీడియోలో భారీతనం కనిపిస్తోంది. ఎం.ఎం. కీరవాణి సంగీతం హృద్యంగా ఉంది. శ్రీ హర్ష తన సాహిత్యంతో పాటకు మరింత అందం తీసుకొచ్చారు. లిప్సిక భాష్యం, ఆదిత్య అయ్యంగార్ ఈ గీతాన్ని ఆలపించిన తీరు కట్టిపడేసింది. ప్రస్తుతం 'తార తార' గీతం సామజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. 'తార తార' గీతావిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం మాట్లాడుతూ, "చెన్నైతో నాకు మంచి అనుబంధం ఉంది. పలు గొప్ప తెలుగు సినిమాలను తమిళ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాను. అలాగే పలు తమిళ సినిమాలను తెలుగులో ప్రేక్షకులకు అందించాను. ముఖ్యంగా 'ఇండియన్' చిత్రం నిర్మాతగా నాకు ఎంతో పేరు తీసుకొచ్చింది. సినిమా ద్వారా వినోదంతో పాటు, ఏదో ఒక సందేశం ఇవ్వాలనేది నా తపన. 90 శాతానికి పైగా నా సినిమాలు విజయం సాధించాయి. నా కుమారుడు జ్యోతికృష్ణ గురించి ప్రత్యేకంగా చెప్పాలి. చిన్న వయసులోనే గొప్ప కథలతో ప్రముఖ దర్శకులను మెప్పించాడు. ఇప్పుడు పాన్ ఇండియా చిత్రం హరి హర వీరమల్లు బాధ్యతను క్రిష్ గారి దగ్గర నుంచి తీసుకొని, సినిమా అద్భుతంగా రావడంలో కీలక పాత్ర పోషించాడు. ఐదు సంవత్సరాలు ఎంతో కష్టపడి ఈ సినిమాని రూపొందించాము. కీరవాణి గారు అద్భుతమైన సంగీతం అందించారు. ఈ సినిమా కోసం ఐదేళ్లు వెచ్చించిన నిధి అగర్వాల్ కి ప్రత్యేక కృత్జతలు." అన్నారు. చిత్ర సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి మాట్లాడుతూ, "ఎ.ఎం. రత్నం ముఖంలో నేను కోపం ఎప్పుడూ చూడలేదు. శాంతంగా, చిరునవ్వుతో ఉంటారు. ఆయన రియల్ హీరో. హరి హర వీరమల్లు సినిమా ఘన విజయం సాధిస్తుందని నేను నమ్ముతున్నాను. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా అంటే సంగీతంలో పవర్ కనిపించాలి అన్నారు.

# 'కన్నప్ప' నుంచి అరియానా, వివియానా పాట ఆవిష్కరణ

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సినిమాను జూన్ 28న రిలీజ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రమోషన్స్‌లో విష్ణు మంచు కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు.



ఆల్రెడీ యూఎస్‌లో 'కన్నప్ప' టూర్‌ని ముగించుకుని వచ్చారు. తాజాగా మోహన్ బాబు మనవరాళ్లు, విష్ణు కూతుళ్లు అరియానా, వివియానా పాడిన 'శ్రీకాళ హస్తి' పాటను విడుదల చేశారు. ఇప్పటి వరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రతీ పాట పాజిటివ్ వైబ్స్‌ను క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. అరియానా, వివియానా పాడిన ఈ ప్రత్యేకమైన పాటను బుధవారం (మే 28) నాడు కాశీ విశ్వనాథ ఆలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మోహన్ బాబు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్, రచయితలు తోట ప్రసాద్, ఆకుల శివ, అర్పిత్ రాంకా వంటి వారు పాల్గొన్నారు. స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన ఈ పాట భక్తి, భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఉంది. సుద్దాల అశోక్ తేజ రాసిన ఈ సాహిత్యం శ్రీ కాళ హస్తి దైవిక వారసత్వాన్ని అందంగా వివరిస్తుంది. విష్ణు మంచు కుమార్తెలు అరియానా, వివియానా ఈ పాటకు ప్రాణం పోస్తూ ప్రతీ ఒక్కరి హృదయాల్ని తాకేలా ఆలపించారు. ఇక ఈ లిరికల్ వీడియోలో అరియానా, వివియానా కనిపించిన విజువల్స్ అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి.

# 'యుఫోరియా'లో గౌతమ్ వాసుదేవ్ మీనన్

వినూత్న కథలతో సక్సెస్ ఫుల్ డైరెక్టర్‌గా పేరు సంపాదించుకున్న గుణ శేఖర్ ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌ను తగ్గట్టుగా 'యుఫోరియా' అంటూ యూత్ ఫుల్ ఎంట ర్టైనర్‌తో రాబోతోన్నారు. ఈ చిత్రంలో సమకాలీన అంశాలను చూపించబోతోన్నారు. లేట్ నైట్ కల్చర్, డ్రగ్స్, యువత అనే కాన్సెప్ట్‌తో ఈ మూవీని గుణ శేఖర్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు విడుదల చేసిన గ్లింప్స్, ఫై హై అనే సాంగ్ సినిమా మీద అంచనాలు పెంచేసింది. ఇక తాజాగా బుధవారం (మే 28) నాడు ఈ చిత్రం నుంచి ఓ అప్డేట్ ఇచ్చారు. ప్రముఖ దర్శకుడు, నటుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ 'యుఫోరియా' చిత్రంలో జయదేవ్ నాయర్ పాత్రను పోషించారు. ఈ క్యారెక్టర్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా గౌతమ్ మీనన్ ఇంట్రెస్టింగ్ లుక్‌తో కనిపిస్తున్నారు. అతను ఈ చిత్రంలో కీలకమైన, ప్రభావవంతమైన పాత్రను పోషిస్తున్నాడని ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తేనే అర్థం అవుతోంది. విఘ్నేష్ గవిరెడ్డి ఈ సినిమాతో టాలీవుడ్‌కి పరిచయం కానుండగా.. ప్రముఖ నటి భూమిక చావ్లా కీలక పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రంలో



సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లిఖిత యలమంచిలి, అడ్డాల పృథ్వీరాజ్, కల్ప లత, సాయి శ్రీనికా రెడ్డి, అశ్రిత వేముగంటి, మాధ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీనా రెడ్డి, లికిత్ నాయుడు, తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'మిరాయ్' స్పెక్టక్యూలర్ అడ్వెంచర్

హనుమాన్ సినిమాతో దేశవ్యాప్తంగా అలరించిన సూపర్ హీరో తేజ సజ్జా, ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మాణంలో, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'మిరాయ్' తో వస్తున్నారు. మిరాయ్ టీజర్ ఈరోజు రిలీజ్ చేశారు. ఈ ఎపిక్ ఫాంటసీ విజువల్ వండర్ టీజర్ దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. 'జరగబోయేది మారణ హోమం. శిథిలం కాబోతోంది అశోకుడి ఆశయం.. కలియుగంలో పుట్టిన ఏ శక్తీ దీన్ని ఆపలేదు'అనే సాధువు వాయిస్ తో



మొదలౌతుంది. ది బ్లాక్ స్వోర్డ్ (మనోజ్ మంచు)గా ఎంట్రీ ఇస్తాడు. తిరుగులేని శక్తికలిగి వినాశన మార్గాన్ని మొదలుపెడతాడు. కానీ ఈసారి, జోక్యం చేసుకునేది దేవతలు కాదు, వారి ఆయుధం 'మిరాయ్'. 9 బుక్స్.. 100 క్వశ్చన్స్.. 1 స్టిక్%ొ% బిగ్ అడ్వెంచర్" అంటూ సూపర్ యోధగా తేజ సజ్జా ఎంట్రీ అదిరిపోయింది. అతను తన విధి గురించి నిజాన్ని తెలుసుకుంటాడు, తనలో దాగి ఉన్న సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తాడు. ఈ చిత్రం ఇప్పటివరకు భారతీయ తెరలపై రాని ఒక ప్రత్యేకమైన, చాలా తాజా కథాంశాన్ని ప్రజెంట్ చేస్తోంది. యంగెస్ట్ పాన్–ఇండియా స్టార్‌గా ప్రశంసలు అందుకున్న తేజ సజ్జా అండర్‌డాగ్–టర్న్–సూపర్ యోధగా అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. మాగ్నెటిక్ స్క్రీన్ ప్రజెన్స్ హై యాక్షన్ సీక్వెన్స్‌లతో అదరగొట్టాడు. మనోజ్ మంచు డార్క్ పవర్స్ కలిగిన యాంటీహీరోగా అద్భుతంగా నటించాడు. తన ఇంటెన్స్ యాక్టింగ్ టెర్రిఫిక్ గా వుంది. రితికా నాయక్, శ్రియ శరణ్, జయరా, జగపతి బాబు పోషించిన కీలక పాత్రలలో ఆకట్టుకున్నారు.

# 'ఆపరేషన్ సింధూర్' సాంగ్ లాంచ్

దేశం మీద ప్రేమ కలిగి ఉండటం ఒక వంతు అయితే ఆ ప్రేమను ప్రజలందరికీ ఉపయోగపడేలా ఏదో ఒక రూపంలో బయట పెట్టడం సామాన్య విషయం కాదు. ఇటీవల కాలంలో మన దేశ పౌరులపై జరిగిన దాడికి సమానంగా మన దేశ జవాన్లు పాకిస్తాన్ టెర్రరిస్ట్ క్యాంపులపై చేసిన ఆపరేషన్ సింధూర్ ను ఇన్స్పిరేషన్ గా తీసుకుంటూ ప్రముఖ ఆరోగ్య డైట్ లక్ష్మణ్ పూడి ఓ పాట రూపంలో తన దేశభక్తిని చూపారు. ప్రసాద్ రచించిన



ఈ పాటకు రమేష్ సంగీతాన్ని అందించగా కృష్ణ సినిమాటోగ్రాఫర్ గా చేశారు. ఉమా శంకర్ కొరియోగ్రఫీ చేసిన ఈ పాటకు మనికంట ఎడిటింగ్ చేయగా సత్య శ్రీనివాస్ సంగీత సహకారాన్ని అందించారు. లక్ష్మణ్ పూడి ఈ పాటకు స్వరాన్ని జోడించి స్వీయ దర్శకత్వంలో నటిస్తూ ఈ పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి జెడి లక్ష్మీనారాయణ, నటుడు అలీ, మేజర్ ఒబెరాయ్, జేఏసీ చైర్మన్ అంజిబాబు, నిర్మాత కూనిరెడ్డి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... "మిత్రుడు లక్ష్మణ్ ఆపరేషన్ సింధూర్ పై మన దేశ జవానుల గురించి పాట పాడటం, ఆ పాట లాంచ్ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం ఎంతో సంతోషకరం. దేశంలోని జవాన్ల పట్ల ఆయనకు ఉన్న గౌరవాన్ని ఒక పాట రూపంలో మనకు చూపించారు. దానికి వారిని అభినందిస్తున్నాను. ఆయన ఎంత కాలం కేవలం ఆరోగ్యం గురించి డైట్ చెప్తారు అనుకున్నాను కానీ ఆయన తండ్రి కమ్యూనిస్టు పార్టీలో ఉండటంవల్ల ఆయన భావజాలాలు, దేశం కోసం ఏమైనా చేయాలి అనే తపన లక్ష్మణ్ లో ఈ పాట ద్వారా కనిపించాయి. మనం ముఖ్యంగా రైతులకు, జవాన్లకు ప్రాముఖ్యత ఇస్తూ జై కిసాన్ జై జవాన్ అనే నినాదంతో వారిని గౌరవిస్తాము. గడియారంలో మధ్యాహ్నం 12 గంటలకు భోజనం చేసే సమయానికి ముల్లులు నమస్కరిస్తూ రైతులకు గౌరవం ఇస్తాయి. అదేవిధంగా రాత్రి 12 గంటలకు మన ప్రశాంతంగా పడుకోవడానికి గల కారణంమైన జవాన్లకు మరోసారి అదే గడియారంలోని ముల్లులు నమస్కరిస్తూ వారికి గౌరవం ఇస్థాయి. కొన్ని దేశాలలో కచ్చితంగా వారి జీవితంలోని రెండు సంవత్సరాలు మిలటరీలో ఉంటారు. అదే రూల్ మనదేశంలో కూడా ఉండాలని సూచిస్తున్నాను. అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి నా నమస్కారం" అన్నారు.

# సీతా పయనం టీజర్ బ్యూటీఫుల్ గా వుంది- డైరెక్టర్ సుకుమార్

మల్టీ ట్యాలెంటెడ్ అర్జున్ సర్జా దర్శకత్వం వహిస్తున్న లేటెస్ట్ ప్రాజెక్ట్ 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఐశ్వర్య అర్జున్ ప్రధాన పాత్రలో నటించగా, నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అర్జున్, ధ్రువ సర్జా పవర్ ఫుల్ పవర్ ఫుల్ పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ ఈ రోజు టీజర్ ని లాంచ్ చేశారు. సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్, రియల్ స్టార్ ఉపేంద్ర టీజర్ లాంచ్ ఈవెంట్ కి ముఖ్య అతిధులుగా హాజసయ్యారు. డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ.. కొంచెం టెన్షన్ గా ఉంది. ఇక్కడ ఇద్దరు లెజెండ్స్ ఉన్నారు.




ఇద్దరు యాక్టర్స్ మాత్రమె కాదు డైరెక్టర్స్ కూడా. అసిస్టెంట్ డైరెక్టర్ గా ఉన్నప్పుడు అర్జున్ ని చూశాను ఆయన చూస్తే ఎవరైనా ఎడ్మైర్ అయిపోతారు. అంత కూల్ గా కంపోజ్ గా ఉంటారు. ఇప్పటికీ అలానే ఉన్నారు. ఆయనతో పాటు ఈ స్టేజ్ పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. కూతురు కోసం సినిమా చేస్తున్నప్పుడు ఆ ఎమోషన్ నాకు తెలుసు. ఈ జర్నీనే ఒక సినిమాగా తీయవచ్చు. ఆయన కోసం ఈ సినిమా చాలా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను. ఓం, ఏ. ఉపేంద్ర... ఇలాంటి కల్ట్ సినిమాలు తీసిన తర్వాత ఏ డైరెక్టర్ అయినా రిటైర్ అయిపోవచ్చు. నేను ఆ మూడు సినిమాలు తీసి ఉంటే రిటర్న్ అయిపోయే వాడిని. అంత కల్ట్ మూవీస్ మాకు ఇచ్చిన ఉపేంద్ర గారికి థాంక్యూ. నా స్క్రీన్ ప్లే ఇలా ఉందంటే కారణం ఆ మూడు సినిమాలే. ఎప్పటికప్పుడు ఆడియన్స్ సర్ప్రైజ్ చేయడం ఉపేంద్రకి అలవాటు. ఆయన చాలా గ్రేట్ ఇన్స్పిరేషన్. ఇందులో ఒక పాట విన్నాను. చాలా నచ్చింది. ఆ పాట వినగానే అది చంద్రబోస్ రాసిన పాటనే నాకు తెలిసిపోయింది. అనూప్ మ్యూజిక్ డైరెక్టర్ కాకముందే కీ బోర్డ్ ప్లేయర్ గా పాపులర్. ఇందులో మంచి మ్యూజిక్ చేశారు. సాంగ్లో మూమెంట్స్ చాలా బాగున్నాయి. ఆ మూమెంట్స్ ఎవరు చేశారంటే సృష్టి అని చెప్పారు. సూసేకి సాంగ్ లో 80% మూమెంట్స్ తనే కంపోజ్ చేసింది. నిరంజన్ ఐశ్వర్య టీజర్ లో చాలా బ్యూటిఫుల్ గా కనిపించారు. సాంగ్స్ ఫైట్స్ చాలా బాగున్నాయి. సీత పయనం చాలా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను.'అన్నారు

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044